THE ANDHRA PATRIKA, MADRAS

తప్పక చదవండి! రాజూ-పేదా మార్క్ ట్వేన్ నవల
ప్రపంచప్రఖ్యాతిగన్న ఈ నవలను 2—5—1951 నుండి, ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రికలో సీరియల్ గా ప్రకటిస్తున్నాము ఈ నవలను వార్నర్ బ్రదర్స్ వారు చిత్రంగా తీయారుచేసి ఉన్నారు ఆ చిత్రంతాలూకు ఫోటోలను సీరియల్ తోబాటు ప్రచురించుటకు అనుమతి పొందివున్నాము ఈ అపూర్వావకాశాన్ని ఆంధ్ర పాఠక లోకం వినియోగపరచుకొంటుందని ఆశిస్తున్నాము సంపాదకుడు

ఆంధ్రపత్రిక

31796

శ్రీ మద్భగవద్గీత
గ్రంథకర్త శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు. 4-0-0 పోస్టేజి రు 0-9-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd No M, 1118 సంపుటం 38 సంచిక 27 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO ఆదివారం 29—4—1951 వెల 2 అణాలు

కాంగ్రెస్‌లో ప్రత్యేకవర్గంగా ప్రజాస్వామ్యపక్షాన్ని రద్దుచేసే సూచన

జిబ్రాల్టర్ రేవులో ఆయుధనౌక ప్రేలుడు

పేలుడు మరణం: అనేకమందికి గాయాలు

జిబ్రాల్టర్, ఏప్రిల్ 27: నేటి ఉదయం జిబ్రాల్టర్ రేవులో ఆయుధ సామగ్రిని దించుతున్న బ్రిటిష్ నౌక బెడిన్‌హాం ప్రేలటం వల్ల ఘోరమయిన ప్రమాదం సంభవించినది పేలుడువల్ల ఇప్పటికి 7 గురు మరణించిరి కొన్ని వందలమంది గాయపడిరి నగరంలో వున్న ప్రతిభవనమూ కూడా దెబ్బతిన్నది

బాంబులు, డెప్త్‌చార్జ్ (సబ్మరీన్‌లను తోస్తేసర్లు) లు మొదలైన భయంకరఆయుధ సామగ్రి 800 టన్నులవరకూ ఆ నౌకలో ఉన్నది మొదట చిన్న చిన్న పేలుడుశబ్దాలు వరవగా వినపడినవి అనంతరం బ్రహ్మాండంబద్దలయినట్లుగా యావత్తుపురకూ పేలిపోయినది మంటలూ, పొగలూ దాదాపు జిబ్రాల్టర్ కొండ ఎత్తుకి లేచి గొడుగుమోస్తరుగావిస్తరించినవి ఈ దృశ్యం బకినీడీవిలో జరిగిన ఆటంబాంబుపరీక్షలను గుర్తుకు తెచ్చినదని చూసిన వారు చెపుతున్నారు

మందుగుండు సామగ్రి అంటుకొనటంతో పీడబద్దలై ముక్కలుఎగిరి నగరంమీదపడ్డాయి విడిగాకురిసినవి. రెండుటన్నుల బరువుగల ఉక్కు ముక్క ఒకటి ఎగిరి సైనికుల గ్రంథాలయంమీద పడ్డది మరికొన్ని చర్చిలమీదనూ పడినవి

కిటికీల అద్దాలు పగిలి చాలమంది స్త్రీలు, పిల్లలు గాయపడ్డారు శబ్దం వినిపించగానే ఆడవాళ్లు కేకలుపెడుతూ పిల్లలని ఎత్తుకుని వీధులలోకి పారిపోయిరి. నగరమంతా ఈశకలాలతో నిండిపోయి ఉన్నది

ప్రమాద కారణం తెలియదనీ, విచారణ జరుపబడునని నౌకాశాఖ అధికారి తెలియజేసిరి

ప్రమాదాన్ని స్వయంగా చూసినట్లు చెపుతున్న ఒకరు చెప్పేదానినిబట్టి బెడెన్‌హాం నౌక సరుకులు దించుతున్న స్థానానికి పక్కనే ఒక చిన్న నౌక ఒకటి ఉన్నదనీ, అందులో నిప్పు అంటుకుని అది బెడెన్‌హాంకి వ్యాపించినదనీ తెలుస్తున్నది ఆ చిన్న నౌక పూర్తిగా ధ్వంసమైపోయినది బెడెన్‌హాం కూలీలందరు తప్పించుకోగలిగిరి

అగ్నిశామక దళములవారు ఇంకా మంటలను ఆర్పుతునే ఉన్నారు బెడెన్‌హాం సగంవరకూ మునిగిపోయినది

నైరుతి పర్షియాలో ప్రేలుడు

టెహరాన్, ఏప్రిల్ 27: నైరుతి పర్షియాలో షిరాజ్ అనేచోట ఉన్న ఆయుధ గిడ్డంగులు, సైనిక నివాసాలలో నేడు తీవ్రమైన ప్రేలుడు సంభవించినది వివరాలు తెలియటంలేదు.

భాషారాష్ట్రాలు త్వరలో చర్చ

—(o)—

కాంగ్రెస్ కార్యవర్గసభ్యుడు హిరేగారి ఆశాభావం

బొంబాయి ఏప్రిల్ 27: భాషా ప్రయుక్త రాష్ట్రనిర్మాణములను నిర్మించు విషయమై కాంగ్రెస్‌వారు తమ వైఖరిని త్వరలో స్పష్టీకరించవ మన్నారని వర్కింగ్ కమిటీ సభ్యుడు బి. ఎస్ హిరేగారు నేడిచ్చట చెప్పిరి

"భాషారాష్ట్రముల నేర్పరచు పని త్వరలో చర్య గైకొనబడును వివిధ భాషాప్రాంతములలో నివసించు ప్రజలకు విశ్వాసము, భద్రతాభావము కలిగించుటకు భాషారాష్ట్రనిర్మాణము అవసరము" అని హిరేగారనిరి

హిరేగారు ఇంకా కొంతమంది పార్లమెంటు సభ్యులతో ప్రధాని పండిత నెహ్రూ గారిని దర్శించి భాషారాష్ట్రి సమస్యవిషయమైప్రసంగించిరి "మేము చెప్పినదానిని ప్రధాని సానుభూతితో వినెను ఐనప్పటికి ఆహారసమస్యవంటి అతిముఖ్య సమస్యలను మొదట పరిష్కరించుటవసరమని చెప్పెను" అని హిరేగారనిరి

మే 2 సమావేశంలో ప్రధాన నిర్ణయాలు

కాంగ్రెస్‌తో తనకేమీ సంబంధము లేదని కిద్వాయ్‌గారి ప్రకటనలు

[ఆంధ్రపత్రిక విశేఖరి]

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: కాంగ్రెసులో ఏర్పడిన ప్రజాస్వామ్య పక్షం రద్దు చేయబడుతుందని లాబీవర్గాలలో తెలియుచున్నది ప్రజాస్వామ్య పక్షం ఢిల్లీలో మే 2 వ తేదిని జరుపనున్న సమావేశంలో ఈ విషయంపై నిర్ణయం తీసుకొనడం జరుగును ప్రజాస్వామ్య పక్షానికి చెందినవారు కాంగ్రెసునుండి వైదొలగే విషయంపైకూడా నిర్ణయం తీసుకొనబడును తనకు కాంగ్రెసుతో ఎట్టి సంబంధము లేదనీ, కాంగ్రెసు సమావేశాలలో పాల్గొనడంలేదనీ కేంద్రమంత్రి రఫీ అహ్మద్ కిద్వాయ్ బహిరంగంగానే చెప్పుచున్నారు ప్రజాస్వామ్య పక్షంలోని మిగిలినవారు ఆయన ననుసరించవచ్చును

శ్రీ జయనారాయణ వ్యాస్‌ను బలపరచడం ద్వారా రాజస్థాన్ సభ్యులతో డాటు సంపాదించడానికి కిద్వాయ్ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వచ్చుచున్నవి కాని, కాంగ్రెసులో ప్రాబల్యం సంపాదించాలని ఆయన కోరడంలేదు కిద్వాయ్ అ భా కాంగ్రెసు సంఘ సమావేశంలో పాల్గొనవలచడం లేదు

డా॥ అంబేద్కర్, పండిట్ నెహ్రూల మధ్య ఇటీవల నడిచిన ఉత్తర ప్రత్యుత్తరాల వల్ల వారి విభేదాలు పూర్తిగా తొలిగిపోయి నట్లు గోచరించుచున్నవి అందువల్ల ఆయన రాజీనామా సమర్పించడం సంభవంకాదు

అగ్రరాజ్యాల ప్రతినిధుల సంభాషణలు

సోవియెట్ ప్రతిపాదనలకు పశ్చిమ రాజ్యాల అంగీకారం

పారిస్, ఏప్రిల్ 27: విదేశాంగ మంత్రుల సమావేశానికి ఎజెండా తయారుచేసే విషయంలో ఏర్పడిన ప్రతిస్తంభన తొలగించే నిమిత్తం బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు దేశాలు ఈ రోజున రెండు కొత్త ప్రతిపాదనలు చేసినవి,

నాలుగు అగ్రరాజ్యాల ప్రతినిధులు నేడు పారిస్‌లో 89 వ పర్యాయం సమావేశం జరిపిరి, ఈ సమావేశంలో "బాల్కన్ రాజ్యాలు, ట్రిస్టీకి విషయంలో సోవియెట్ యూనియన్ ప్రతిపాదించిన అంశాన్ని అంగీకరించినట్లు పశ్చిమ దేశాల ప్రతినిధులు ప్రకటించిరి

పశ్చిమ రాజ్యాల అంగీకారం ఫలితంగా ఈ అంశాలు యీ క్రింది విధంగా ఉండును

(1) ఇటలీ, రుమేనియా, బల్గేరియా, హంగరీలతో శాంతిసంధులు, జర్మనీ, ఆస్ట్రియాల విషయంలో అగ్రరాజ్య చతుష్టయం మధ్య జరిగిన ఒడంబడికలు

(2) ఇటలీ శాంతిసంధిలో ట్రిస్టీకి సంబంధించిన నిబంధనలు

ట్రిస్టీకి సంబంధించిన అంశంలో ఇటలీ శాంతిసంధి గురించిన ప్రస్తావన చేర్చడానికి పశ్చిమరాజ్యాలు ఇంతవరకు విరాకరించినవి

నేటి సమావేశంలో మొత్తం మూడు అంశాలపై ప్రాథమికచర్చలకు అంగీకారం కుదిరినది వీటిలో మిగిలినవి బిక్య జర్మనీ పునరుద్ధారణ, శాంతిసంధి జరుపుకొనడాలకు సంబంధించినవి

మారిసన్ ఆశాభావం

అగ్రరాజ్యాల ప్రతినిధులు జరుపుతున్న సంభాషణల ఫలితంగా ఎజెండాపై అంగీకారం కుదరగలదని ఆశిస్తున్నట్లు బ్రిటిషు విదేశాంగ మంత్రి హెర్బర్ట్ మారిసన్ నేడు ప్రకటించిరి

ఆయన యింకా ఇలా చెప్పిరి: "పారిస్‌లో ఫ్రెంచి విదేశాంగ మంత్రి షూమన్‌తో నేను ఈ ఉభయ దేశాలకు సంబంధించిన అన్ని విషయాలపై చర్చించినాను

"దురాక్రమణ నిరోధించడానికి కొరియాలో బ్రిటిషు సైన్యాలు ప్రవేశించినవి ఈ నిర్ణయం సడలలేదు"

ఇంపీరియల్ బ్యాంకు భవిష్యత్తు

దేశ ఆర్థికదృష్ట్యా వ్యవహరిస్తామని దేశముఖ్ హామీ

రిజర్వుబ్యాంకు బిల్లుకు పార్లమెంటు ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 కొన్ని అల్పమైన సవరణలతో పార్లమెంటు నేడు రిజర్వు బ్యాంకు (సవరణ) బిల్లును ఆమోదించినది

దీనిమీద జరిగిన చర్చకు సమాధానము ఇచ్చుచుఆర్థికమంత్రిఆస్థానేయాకతోటల విషయమును గూర్చియు, గ్రామీణ ఋణ వ్యవహారమును గూర్చి సభ్యులు చేసిన సూచనలకు ప్రత్యుత్తరము చెప్పిరి ఆ స్థానేయాకు తోటలలోని పరిస్థితులను తెలుసుకొని వచ్చుటకు రిజర్వుబ్యాంకు ఒక ఉద్యోగిని పంపినది ఆయన రిపోర్టు అందిన వెంటనే ప్రభుత్వము తన కర్తవ్యమును గూర్చి ఆలోచించుకొనగలదు గ్రామస్థులకు రిజర్వు బ్యాంకు నూటిగా అప్పులు ఇవ్వడమంటూ సాధ్యము కాకపోయినా, పరోక్షముగా షెడ్యూలు బ్యాంకుల ద్వారాను కమర్షియల్ బ్యాంకుల ద్వారాను అప్పులు ఇచ్చుచునే యున్నది పంటలను కుదవపుంచుకొని అప్పుల నీయవలసినదిగా కొందరు చేసిన సూచనలను ఆర్థిక మంత్రి అంగీకరించలేదు

బిల్లుమీద క్లాజు వారీ చర్చ జరుగుచున్న సందర్భములో బ్యాంకు డిప్యూటి గవర్నరుకు షెడ్యూల్ బ్యాంకుల లెక్కలమతిశోధించే అధికారాలు గూడా వుండవలెనని ఒక సవరణ ప్రతిపాదించబడినది ఇంపీరియల్ బ్యాంకు అధికారులకు గ్రామీణ బ్యాంకింగు విచారణ సంఘమువకు మధ్య సన్నిహిత సంబంధము నెలకొన వలసిన అవసరమును గూర్చి శ్రీ టి టి కృష్ణమాచారి ప్రసంగించుచు ఆ బ్యాంకు భవిష్యత్తును గూర్చి గూడా కొన్ని సూచనలు చేసిరి. ఈ సూచనలకు ప్రత్యుత్తర మిచ్చుచు ఆర్థిక మంత్రి ఇంపీరియల్ బ్యాంకు విషయములో రాజకీయములను పట్టించుట తన పనికాదని, దేశమున ఆర్థిక వైభవమును మనస్సులో నుంచుకొనియే తానా విషయమును గూర్చి ఆలోచించ గలననియు హామీ నిచ్చిరి

ఈ బిల్లు ప్రకారము పార్టు 'బి' రాష్ట్రాలలో గూడా ప్రభుత్వ నగదు వ్యవహారము వంతను చూడగల అధికారులు ఒప్పందముల ద్వారా రిజర్వు బ్యాంకు పరమగును

ప్రాజెక్టులవల్ల నీటివసతి కల్గే భూములకు రుసుము

ఎకరానికి రు 300 లవరకూ వసూలు

రాష్ట్ర పంచవర్ష అభ్యుదయ పథకంపై ఢిల్లీలో చర్చలు

ఢిల్లీ, ఏప్రిలు 27 ఇండియా ప్రభుత్వపు ప్లానింగు కమిటీ అధికారులతో కలిసికొని ఢిల్లీలో మద్రాసు ప్రభుత్వాధికారులు కొందరు నేడు మాట్లాడుచున్నారు మద్రాసురాష్ట్ర పురోభివృద్ధికొరకై 5 సంవత్సరముల ప్రణాళిక యొకటి నిర్ణయింపబడినది ఇందుకొరకై రూ 180 కోట్లు వెచ్చించెదరు

మద్రాసు ముఖ్యమంత్రియును, యితర మంత్రులును ఇండియా ప్రభుత్వపు ప్లానింగు కమిటీ మెంబర్లతో రేపు కలిసికొని మాట్లాడెదరు ఈ ప్రణాళికను అమలుపరచు నిమిత్తమై కావలసిన ద్రవ్యమును సేకరించుటకుగాను యకరము 1 కి రూ 100 లు మొదలుకొని రూ 800 వరకు పురోభివృద్ధి రుసుము వసూలు చేయబడును ఈరుసుము 6 లేక, 7 వాయిదాలుగా వసూలు పరచబడును, ఇందుకొరకై ఒకచట్టము మద్రాసు శాసనసభలో వచ్చే ఆగస్టుమాసపు సమావేశములో ప్రతిపాదింపబడును ఈ పంచవర్ష ప్రణాళిక కొరకై మద్రాసు ప్రభుత్వము సమకూర్చవలసి నటువంటి తనవంతు మొత్తమును ఆ రీతిగా సమకూర్చగలదు ఈ పంచవర్ష ప్రణాళికయి ప్పుడు కేంద్ర ప్రభుత్వపు ప్లానింగు కమిటీ తయారు చేయుచున్నది

రాలోవు అయిదేండ్లలోను మద్రాసు ప్రభుత్వము సంకల్పించిన రెండు పెద్ద ప్రాజెక్టులలో అనగా (1) రామపాద సాగరం ప్రాజెక్టు (2) కృష్ణా పెన్నారు ప్రాజెక్టు, యీ రెంటిలో కనీసం ఏదో ఒక ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వము పూనుకొని నిర్వహించ వలసినదిగా కేంద్ర ప్రభుత్వమును మద్రాసు ప్రభుత్వము గట్టిగాకోరి అడుగ వచ్చును ఈ ప్రాజెక్టుల ఎస్టిమేట్లు పూర్తిగా తయారుచేసి సమర్పించుటకు మద్రాసు గవర్నమెంటు పూనుకొన్నది. ఈ రెండు ప్రాజెక్టులలోను కృష్ణా పెన్నారు ప్రాజెక్టును రెండు భాగాలుగా పూర్తి చేయుటకు వీలున్నది ఈ ప్రాజెక్టు పనిని కొనసాగిస్తూఉండే కాలములోనే ఆ ప్రాజెక్టువల్ల కొంత ప్రతిఫలదాయములభిస్తూ ఉండగలదు ఈ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వము యివ్వగల ధన సహాయమునుబట్టి యీ ప్రాజెక్టు ఉపక్రమింపబడునో లేదో నిర్ణయమగును

కొలంబో ప్రణాళిక ప్రకారముగా, భారతదేశ పురోభివృద్ధి కొరకై భారతదేశ సంపదనుండియే సాలీనా రూ 850 కోట్ల ద్రవ్యము సమకూర్చబడవలెను అందులో రూ 200 కోట్ల మొదలు రూ 240 కోట్ల వరకు కేంద్రప్రభుత్వము సమకూర్చ వలసిన మొత్తమై యున్నది

ఈ కొత్త నీటి పారుదల స్కీములవల్ల లాభ ప్రయోజనము పొందగల భూములమీద కొంతరుసుమును పురోభివృద్ధి రుసుముగా వసూలుచేయ వలెనని కొంతకాలము క్రిందట మద్రాసు ప్రభుత్వము నిశ్చయించెను కాని, నీటి పారుదల స్కీములకు సంబంధించిన ఒక పెద్ద చట్టమును తయారుచేసి యీ పురోభివృద్ధి రుసుమునకు సంబంధించిన నిబంధనలను కూడా ఆ చట్టములోనే పొందుపరచుటకు నిశ్చయింపబడెను ఆగస్టుమాసములో మద్రాసు శాసనసభ సమావేశము జరుగగలదు కాని, దేశవ్యాప్తమైన ఎన్నికలు జరుగుటకు పూర్వము ఆగస్టు సమావేశము తర్వాత తిరిగి శాసనసభ సమావేశమిక జరుగదు అందువల్ల యీ ఆగస్టు సమావేశములో నీటిపారుదల చట్టము యావత్తూ చర్చింపబడి ఆమోదింపబడుటకు వ్యవధియుండదు అందువల్ల పురోభివృద్ధి రుసుమునకు సంబంధించిన నిబంధనలను మాత్రము యీ ఆగస్టు సమావేశములో ప్రత్యేకంగా ప్రతిపాదింపబడి శాసింపబడును ఈ పురోభివృద్ధి రుసుముచట్టము జయప్రదముగా కొనసాగి శాసింపబడ వచ్చునని మద్రాసుప్రభుత్వపు అధికారులు భావించుచున్నారు

మద్రాసు రాష్ట్రంలోని రైతులు యీ పురోభివృద్ధి రుసుము విధించి వసూలు చేయుటకు సమ్మతించిరి ఈ ప్రాజెక్టు ప్రారంభించుటకు పూర్వమే యీ రుసుము లాలూకు 2 లేక 3 వాయిదా మొత్తములను వసూలు చేయుటకుకూడా సమ్మతించిరి ఈ విధంగా కోయంబత్తూరు జిల్లాలోని అమరావతీ ప్రాజెక్టుకు అనటిరైతులు తమంతతామే ముందుగా కొంత రుసుమును చెల్లించుచున్నారు అట్టి రుసుమును నిర్బంధవిధిగా వసూలు చేయవలెనను చట్టము లేకుండానే అనటిరైతులు యథేచ్ఛగా రుసుమును చెల్లించుచున్నారు

పర్షియా ప్రధాని రాజీనామా

నూనెపరిశ్రమలను జాతీయం చేయాలని పార్లమెంటు కమిటీచేసిన నిర్ణయ ఫలితం

టెహరాన్, ఏప్రిల్ 27: పర్షియా ప్రధాని హుసేన్ అలా నేటిరాత్రి తన మంత్రివర్గ రాజీనామాను పర్షియా రాజుకు అందజేసికి మజ్లిస్ (పార్లమెంటు) అధ్యక్షుడు సర్దార్ ఫకీహ్‌హిక్మత్, పార్లమెంటు రేపు అత్యవసరంగా సమావేశం కావాలని నేడు అదేశించిరి

పర్షియా నూనె పరిశ్రమను జాతీయం చేయవలసినదేనని పార్లమెంట్ నూనె కమిటీ నిన్న చేసిన నిర్ణయంవల్ల ఏర్పడిన నూతన పరిస్థితులమీద నేడు పర్షియన్ రాజు మహమ్మద్ పాపహ్లావీ ప్రధాని హుసేన్ అలాతో కొన్ని గంటలు చర్చించిరి ఆతరువాత పర్షియాలో బ్రిటిష్ రాయబారి సెఫర్డ్ హుసేన్ అలాను కలుసుకుని నూనె కమిటీ నిర్ణయంమీద చర్చించిరి బ్రిటిష్ రాయబారి నూనె కమిటీ నిర్ణయంపట్ల పర్షియా ప్రభుత్వ వైఖరిని తెలుసుకొన గోరెనని తెలియచున్నది వీరి సంప్రదింపుల వివరాలను బ్రిటిష్ రాయబారి వెల్లడించలేగు కాని నిరసన తెలియ జేయటం, సందేశములను అందజేయటం, మొదలయిన పనులు మాత్రం జరగలేదని వెల్లడించిరి

బ్రిటిష్ రాయబారి నేడు తన కార్యాలయోద్యోగు లందరినీ సమావేశపరచి, వారితో నూతన పరిస్థితులను గురించి చర్చించిరి

పర్షియన్ పార్లమెంట్ నూనె కమిటి నిన్న శాంతి చేసిన నిర్ణయం ఇక్కడ అంగ్లో-అమెరికన్ వర్గాలకు చాలా ఆశ్చర్యం కలిగించినది కమిటీ నిర్ణయాన్ని పార్లమెంటు ఆమోదిస్తే, అంగ్లో-ఇరానియన్ నూనె కంపెనీ హక్కులకు స్వస్తి చెప్పబడు తుందని వారు చెపుతున్నారు నూనె కమిటీ నిర్ణయం అతి జరూరయిన అంశంగా పార్లమెంటుకు నివేదించ బడినది

బ్రిటిషు రాయబారి షెఫర్డ్ నేడొక ప్రకటనలో ఈ కింది అంశాలను వెల్లడించిరి

"నూనె కమిటీ నిర్ణయాన్ని పర్షియన్ పార్లమెంటు ఆమోదించిన దంటే, ప్రస్తుతం అమలులో ఉన్న నూనె ఒప్పందాన్ని తిరస్కరించటమే గాక అటువంటి చర్యవల్ల, వివాదంమీద అంతర్జాతీయ పరిష్కర్తృత్వం ద్వారా నిర్ణయం జరుగవలసిన పరిస్థితి ఏర్పడగలదు జాతీయ సమితి అధ్యక్షుడు డా॥ బెనెష్ నుధ్యక్షత్వం కింద జరిగిన నూనె ఒప్పందాన్ని యథేచ్ఛగా ఒక పక్షంవారు తోసివేయ వీలులేదు

ఆ ఒప్పందాన్ని సవరిస్తూ చేసుకోబడిన రెండవ ఒప్పందాన్ని (1949) పర్షియా పార్లమెంటు నిరాకరించినది దానివల్ల సగం లాభాలు పర్షియాకు వచ్చియుండెడివి నూనె పరిశ్రమ జాతీయకరణంపట్ల బ్రిటిష్ ప్రభుత్వానికి సానుభూతి ఉన్నది అయితే బ్రిటిష్ కంపెనీ హక్కులను అపహరిస్తుంటే సహించదు

బ్రిటన్ పర్షియాకు ఎంతో సహాయం చేస్తున్నది మిడతలబాధ నివారించటానికి 55 వేల పౌన్లను ఖర్చుపెట్టినది పర్షియా సముద్ర జలాలలోనికి బ్రిటిష్ యుద్ధ నౌకలే రాలేదు"

నూనె కమిటీ నిర్ణయం

తత్ఫలం పర్షియా నూనె పరిశ్రమను జాతీయం

(2 వ పేజి చూడుడు)

బ్యాంకు గుమాస్తాల తగాదా పరిష్కారానికి కొత్త ట్రిబ్యునల్

భారత ప్రభుత్వ నిశ్చయం. త్వరలో బిల్లు

పార్లమెంటులో జగ్జీవన్‌రామ్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: సుప్రీంకోర్టువారు బ్యాంకు గుమాస్తాల అపీళ్లు కొట్టివేసినదని తీర్పు ఇచ్చిన కారణముగా ప్రభుత్వము ఈ గుమాస్తాల తగాదాను గురించి విచారించుటకుగాను మరో కొత్త ట్రిబ్యూనల్‌ను ఏర్పాటు చేయ నిశ్చయించినదని కార్మిక మంత్రి జగ్జీవన్‌రాం నేడు పార్లమెంటులో ప్రకటించిరి

ఇందుకు అవసరమైన బిల్లును త్వరలోనే పార్లమెంటులో ప్రతిపాదించబడు నని యు, ఇందులో గుమాస్తాల జీతములు, భత్యములు మొదలైన అన్ని విషయములను గూర్చి తగిన హామీలు వుండుననియు ఆయన తెల్పుచూ ఈ లోపుగా యజమానులు యీ జీతములను, భత్యములను తగ్గించుటకు పూనుకొనరుగాక యని ఆశించిరి

ఇండియాకు అమెరికా ధాన్యం సప్లయి షరతులు

వాషింగ్టన్, ఏప్రిల్ 27: ఇండియాకు 10 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉచితంగాను, మరి 10 లక్షల టన్నులు ఋణంగాను సరఫరాచేయాలని ప్రతిపాదించే బిల్లును అమెరికా సెనేట్ ఈవారాంతంలో ఆమోదిస్తుందని తెలియుచున్నది

మొత్తం ఆహార ధాన్యాల ఖరీదు 19 కోట్ల డాలర్లని అంచనా వేయడమైనది 20 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఋణంగా సరఫరా చేయాలని ప్రతిపాదించే బిల్లుపై ప్రతినిధుల సభ మూడా ఒక నిర్ణయానికి రానున్నది

కాంగ్రెసు నిబంధనల ననుసరించి ఈ రెండు బిల్లులకు ఉన్న భేదాలు తొలగించి, ఒకే ముసాయిదా రెండు సభలలోను ప్రవేశపెట్టే నిమిత్తం వాటిని ఉభయసభల సంయుక్త సంఘానికి సమర్పించడం జరుగును అనంతరం కాంగ్రెసు దానిని అంతిమంగా ఆమోదించవలసి ఉన్నది

సంయుక్త సంఘం సెనేట్ ముసాయిదానే ఆమోదించవచ్చునని పరిశీలకుల అభిప్రాయమై ఉన్నది ఈబిల్లు మరికొలది రోజులలోనే సెనేట్‌లో చర్చకు వస్తుందని డెమొక్రాట్ పక్షనాయకులు సూచించుచున్నారు

సెనేట్ బిల్లులో ఇంకా ఈక్రింది విషయాలు ఉన్నవి (1) ఆహార ధాన్యాలను నౌకలలో రవాణా చేయడానికి అయ్యే వ్యయాన్ని ఇండియా భరించవలెను (2) జాతికుల రాజకీయ సిద్ధాంతాల విచక్షణ లేకుండా ఆహారధాన్యాలను ప్రజలకు పంచిపెట్టవలెను (3) అమెరికా చెస్తున్న సహాయాన్ని ఇండియాలోపూర్తిగా విడువకుండా ప్రచారంచేయవలెను (4) ఆహార ధాన్యాలు

(2 వ పేజి చూడుడు)

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
మద్రాసు

హైదరాబాదులోను, మద్రాసు రాష్ట్రములో బ్యాంక్ బ్రాంచీలలోను యిపుడు సేవింగ్ డిపాజిట్లు మూడునుండి అరువెలలవరకు, రు 10,000/-లు అంతకు పైబడిన మొత్తములు దిగువ వడ్డీ రేట్ల ప్రకారము తీసుకొనబడును

3 నెలలకు	సాలుకు	2¼%
4, 5 నెలలకు	"	2½%
6 నెలలకు	"	2¾%

అట్టి డిపాజిట్లు 1951 అక్టోబరు 31-వ తేదీ తరువాత నిలవ వుండరాదు.
(బోర్డు వారి అనుమతిని)
ఎన్. గోపాల అయ్యర్,
కార్యదర్శి

సాపీగా విరేచనం కానప్పుడు
లాగ్జిల్

కొనిచూడండి, అది మంచిదానిగలది బాగా లెట్ రూపములో సులభమైన విరేచనకారి విళ్ళ.
★
బెంగాల్ కెమికల్ కలకత్తా, బొంబాయి, కాన్పూరు
ఏజెంట్లు: ఎం. దేవయ్య గౌండర్ అండ్ కంపెనీ 41 బందరువీధి, మద్రాసు.

Hair Styles శాస్త్రీయుల పైఖరి... నెం 2

శిరోజములపైఖరి వీడైనను, దాని అందమునొక్క రహస్యము, ప్రకాశవంతమైన పుష్కలమగు మొత్తని తలవెండ్రుకలలో నున్నది అట్టి శిరోజములకు ప్రిఫెక్టు తలనూనెలు గ్యారంటీ యిచ్చును.
ప్రిఫెక్టు తలనూనె
కొబ్బరినూనె, అముదములు, ఇంకను యితర సుగంధ ద్రవ్యములు
మోడి సోప్ వర్క్సు, మోడినగర్, యు పి
పౌడు పుకు ప్రిఫెక్టు టాయిలెట్ సబ్బు,
యిపుడు ఒంటిపిళ్ళ ప్యాకింగులోగూడ తగ్గింపుధరలకు దొరకుతుంది

కావలెను

కర్నూలులోని సెంట్ జోసెఫ్ గరల్స్ హైస్కూలుకు యిద్దరు తెలుగు తెలిసిన ట్రెయిన్డు స్త్రీ గ్రాడ్యుయేట్లు, లెక్కలు, గృహశాస్త్రము బోధించుటకు 12—6—1951 తేదినుండి కావలెను దరఖాస్తులు కరెస్పాండెంటుకు పంపవలెను

ప్రకటన

సోడా వాటర్ సామానులకు అనగా గాస్, సిలండర్లు, ఎసెన్సులు, కార్క్, గ్లాస్ కాయిలు, సీసాలు, రసాయనములు, తేలిన్సు వగైరాలకు మాతో లావాదేవీలు జరపండి ధరలు మిక్కిలి ఆకర్షణీయమైనవి నేటి ధరల జాబితాలకు వ్రాయండి

Messrs Mukherjee & Sons,
3, Ezra Street, Calcutta 1.
(Tel add Tardasu, Calcutta)

రేడియోలు

డ్రై బ్యాటరీ ఏసి/డిసి-7-వాల్వు ఆర్ సిఏ లైసెన్సు కలిగినవి, 8 బ్యాండ్ అల్ వర్లు అమెరికన్ పోర్టబుల్ రేడియోలు, కొద్ది స్టాకులున్నవి కొత్త ధరల జాబితా ఖరీదు 595/-లు అమ్మకంధర రు. 298/- నికరము టెలిగ్రాంయివ్వండి Manocha Ltd 61, The Mall, Lucknow

సెంచరీ క్యాలెండర్ ఉచితము

మీ అడ్రెసు స్పష్టంగా వ్రాయండి ఒక మనిషికి ఒక క్యాలెండరు ఉచితము
FREE INDIA WATCH CO,
Post Bag No 6724 Calcutta-7

ప్రింటింగ్ మెషినరి

చౌండ్లర్ క్రెడిల్సు స్టాకులు అమ్మకానికి సిద్ధంగావున్నవి ఇంకను డబుల్ డెమ్మీ 'డాసన్' సిలిండరు పెషిన్ గూడ వున్నది. దిగువచోట చూచుకోవచ్చును యూనైటెడ్ ప్రింటర్సు సిండికేట్ లిమిటెడ్ 42 బ్రాడ్వే, మద్రాసు 1

క్రిక్కిరిసిన 9-వ వారము
జనతా టాకీస్‌లో (పల్లవరం)

సంసారం

ప్రజలు కోరినందున
రోజూ 8 ఆటలు మ 2, సా 6, రా 10 గం

ప్రకటన

అనంతపురం మునిసిపాలిటీ

ఇందుమూలమున తెలియపరచునదేమనగా రేట్ బిల్లు కలెక్టర్ల నియామకమునకు సమీపమందరూరికి 5—5—51 తేదీలోపల అర్జీలు పంపుకొనవచ్చును జీతము స్కేలు 30-2-50-1-55 జీతముగాక యితర మామూలు అలవెన్సులు సహా యివ్వబడును

అర్జీదార్లు 8-వ ఫారం పరీక్షయందు ఉత్తీర్ణులై యుండవలెను రు 200/- డిపాజిట్టు మొత్తం తక్షణం కట్టవలెను, పనిలో చేరిన వెంటనే రు 1000/-కు జామీనుపత్రం వ్రాసియివ్వవలెను

(సం) వి నాగభూషణం నాయుడు,
కమీషనరు.

నోటీసు

ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు.

తెలుగులోను ఉర్దూలోను 1952 సం॥పు పరీక్షలకు ఎస్ ఎస్ ఎల్ సి అండ్ మెట్రిక్యులేషన్ పాఠ్య పుస్తకములు గత సంవత్సరంలో వలెనే వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీవారిచే అమ్మబడును తెలుగు ఉర్దూ పాఠ్యపుస్తకముల ప్రతి 1-కి ఖరీదు రు 2/-లు ప్యాకింగు, పోస్టేజీవగైరా ఖర్చులన్నీ దీనిలోనే కలిసివున్నవి

హైస్కూలులో చదువు విద్యార్థులు పుస్తకములను తమ హెడ్మాస్టర్లవద్దనుండి పొందవచ్చును ఇతర విద్యార్థులు ఈ పుస్తకములకు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారుగారికి వ్రాసి తెప్పించుకోవచ్చును

తెలుగు, ఉర్దూ పాఠ్యపుస్తకములు 1—5—1951 నుండి అమ్మకమునకు సిద్ధమగును

డిప్యూటి రిజిస్ట్రారు

"మధిర సుబ్బన్న దీక్షిత కవి ప్రణీత"

కాశీమజిలీ కథలు

మొదటినుండి 12 భాగములు కాదంబరి యున్ను గౌతమీ మహాత్మ్యము వందలి భద్రాద్రిరామచరిత్రం పునర్ముద్రితములైనవి

ఒక్కొక్క భాగము రు 4/-
కాదంబరి రు 2/-
భద్రాద్రి రామచరిత్రము రు 1/-

మధిర శివరామకృష్ణ శాస్త్రి,
పుల్లితోట వీధి రాజమండ్రి

ఆయుర్వేదాచార్య
శిష్ట సుబ్రహ్మణ్యశాస్త్రిగారి
శిద్ధమకరధ్వజ తులం 1-కి రు 60-0-0
పూర్ణచంద్రోదయం ,, ,, రు 20-0-0
పై ఔషధములకు బంగారు భాగము విడిగా యివ్వబడును.
క్యాటలాగు ఉచితము.
ఆంధ్ర రత్న ఆయుర్వేద నిలయము,
బ్రాంచీ షాపు ... మంటూరు.

గంటల పంచాంగం

ఖర సం॥ చైత్ర బ॥ నవమి
1951 సం॥ ఏప్రిల్ 29 ఆదివారం
ఆ॥ నవమి తె 4-2 శ్రవ ప 9-48 వర్జ్యం ప 1-41 ల 8-16 కు
బ॥ దశమి ఏప్రిల్ 30 సోమవారం
శ॥ దశమి రా 8-26 ధని ప 9-28 వర్జ్యం సా 4-44 ల 6-21 కు

ఆంధ్రపత్రిక

ఒకరు లేయని యొకరిం దెవ్వ రవరని
యప్రియము తన మనంబున కగు జా
వారులకు నవియకునిని పరాయణము
పరమధర్మవచనము పెద్దల్ (మహాభారతము)

ఖర సం॥ చైత్ర బ॥ నవమి
ఆదివారం

వార్తాపత్రికా పరిశ్రమ

బొంబాయి, మద్రాసు రాష్ట్ర ప్రభుత్వములు వార్తా పత్రికలలోని ప్రకటనలపై పన్ను విధింప సంకల్పించినపుడు అట్టిపన్ను విధింపు అక్రమమని, రాష్ట్ర ప్రభుత్వములు ఆ సంకల్పమును విరమించుకొనవలెనని వార్తాపత్రికల సంఘము వారు హెచ్చరించియుండిరి వార్తాపత్రికల అమ్మకముపై విధింపబడుచున్న పన్నును కూడ రద్దుచేయుట సమంజసమని సూచింపబడెను రాజ్యాంగ పరిషత్తు జోక్యము కల్గించుకొనుట వలన రాష్ట్ర ప్రభుత్వములు ప్రకటనలపై పన్ను విధింపు ఆలోచనను విరమించుకొనెను పత్రికల వ్యవహారము కేంద్ర ప్రభుత్వమునకు సంబంధించినదిగ నూతన రాజ్యాంగము నిర్ణయించుటతో లోగడ విధింపబడిన అమ్మకపు పన్నును కూడ రద్దు చేయవలసిన అవసరమేర్పడెను మద్రాసు రాష్ట్ర ప్రభుత్వము వార్తాపత్రికల నుంచి అమ్మకపు పన్ను వసూలు చేయుటను విరమించెను

ఈ పరిస్థితిని చట్టబద్ధము చేయుటకు కేంద్ర ఆర్థికమంత్రి ప్రతిపాదించిన బిల్లును పార్లమెంటు ఆమోదించి తన కర్తవ్యమును నిర్వర్తించెను కాని ఈ బిల్లుపై జరిగిన చర్చ సందర్భములో కొందరు సభ్యులు చేసిన ప్రసంగములను గమనించిన వార్తాపత్రిక 'పరిశ్రమ' విషయమై పార్లమెంటు సభ్యులలోకూడ కొందరికి యథార్థ విషయములు తెలియవని స్పష్టమగుచున్నది ఆర్ కె సిద్ధాంగారి యభిప్రాయములో వార్తాపత్రికలు విపరీతమైన లాభములను ఆర్జించుచు, ప్రభుత్వమునకు చెల్లింపవలసిన న్యాయమైన పన్నులను యజమానులు నిరాకరించుచుండిరి రామనాథ గోయంకా గారు సిద్ధాంగారియభిప్రాయము సరియైనదిగాదని లెక్కలు తెలిపి ఋజువు చేసిరి దేశము మొత్తముమీద లాభములను నార్జించుచున్న పత్రికలు ఇరవై కంటె ఎక్కువ యుండవనుట అతిశయోక్తి కాజాలదు 1939 నాటికి నేటికి వార్తాపత్రికల తయారీ ఖర్చులు అయిదారు రెట్లు పెరిగి పోయినవి న్యూస్‌ప్రింట్ ఖరీదె విపరీతముగ పెరిగిపోయెను ఆ ఖరీదుకు కూడ కాగితము లభించుట లేదు ఇప్పటి కెలలైన నిలబడి యుండునని భావించుటకు తగిన ఆధారములు లేవు అట్లే ఇతర ఖర్చులును 1939 తో పోల్చి చూచిన నేడు అయిదారు రెట్లు ఎండును యుద్ధము జరుగుచున్న సమయమున వార్తాపత్రికలు నిజముగనె ఎక్కువ లాభములను ఆర్జించవలిగెను అందుకు కారణము, అప్పటి తయారీ ఖర్చులు ఇప్పటికంటె తక్కువగనుండుటె గాక, కాగితము ఖరీదు కూడ ఇప్పటికంటె తక్కువగ నుండుటె ప్రకటనలవలన కూడ ఇప్పటికంటె అప్పుడె ఆదాయము హెచ్చుగనుండెను వీటికి తోడుగ ప్రభుత్వము పేజీధర నిర్ణయముచేసి నష్టదాయకమగు పోటీని నివారించెను ఉత్పత్తి ఖర్చులకు ఈ విధముగ ఒకపరిమితిని నిర్ణయించెను నేడును తిరిగి అట్టి ఉత్తరువునె అమలు జరిపినను కాగితము ఖరీదుపై కంట్రోలు లేనందున ఈ వుత్తరువు అంత ప్రయోజనకారికా లేదు

నేడు వార్తాపత్రిక పరిశ్రమ పరిస్థితులను విచారించిన అమ్మకము, ప్రకటన పన్నులను రద్దుచేయుటె కాక కాగితము ఖరీదును కూడ నిర్ణయించినగాని ఈ పరిశ్రమ ఈమాత్రముగనైన నుండజాలదని స్పష్టము కాగలదు కేంద్ర ప్రభుత్వము కాగితమును తయారు చేయు దేశములతో సంప్రతింపులు జరిపి గరిష్ఠ ధరను నిర్ణయించుట అత్యవసరము ఆ ధరను నిర్ణయించుటతో పాటు కనిష్ఠసస్లయి లభించునట్లు కూడ చూడవలెను

కొరియా వివాద పరిష్కార యత్నాలు

ఆసియా, అరబ్ రాజ్యాలు కొత్త ప్రతిపాదనలు చేయలేదట

లేక్‌సక్సస్, ఏప్రిల్ 27 కొరియా వివాదం పరిష్కరించడానికి గాను 12 ఆసియా, అరబ్ రాజ్యాల కూటమి కొత్త ప్రతిపాదనలేమీ చేయలేదని ఆ రాజ్యాల ప్రతినిధులలో ఒకరు నేడు ప్రకటించిరి

ఉత్తరకొరియా విదేశాంగ మంత్రి ఏప్రిల్ 18 న తేదిని జనరలు అసెంబ్లీ అధ్యక్షునికి పంపిన సందేశం పరిశీలించిన తరువాతి ఆరాజ్యాలు ఇంతవరకు సమావేశాలు జరుపలేదని ఆయన చెప్పిరి

"అది కొరియాలో కమ్యూనిస్టు సైన్యాల కొత్తదాడి ప్రారంభం కాకముందు జరిగినదిపై ఆంగ్లయాంగ్లనుండి వచ్చిన తంతివార్త పట్ల కమ్యూనిస్టులైనా, ప్రముఖ పశ్చిమరాజ్యాల వైఖరిని తెలుసుకోవడానికి, ఆ తంతి వార్తలో ఉదహరించబడిన "ప్రపంచ శాంతి మహాసభ తీర్మానాలు" పరిశీలించడానికి ఆసియా, అరబ్ రాజ్యాలకూటమి నిశ్చయించినది పైగా ఈ కూటమికి నాయకుడైన శ్రీ బి ఎన్ రావు గత అయిదు రోజులుగా కెనడాలో పర్యటించుచున్నారు

కెనడా వైఖరి

అట్టావా, ఏప్రిలు 26: మంచూరియాలోని చైనా సైనిక స్థావరాలపై బాంబులు వేయడంపై ఐక్యరాజ్యసమితి నిర్ణయం తీసుకొనడానికి ముందు కొరియాలో సైన్యాలు ఉన్న కెనడాతోను, తదితర రాజ్యాలతోను సంప్రతింపులు జరిపితీరాలని విదేశాంగమంత్రి లెస్టర్ బి పియర్సన్ ఈరోజున చెప్పిరి

సోషలిస్టు నాయకుడు కోల్డువెల్ వేసిన ప్రశ్నకు సమాధానంగా ఆయన కామన్సు సభలో ఇంకా ఇలా ప్రకటించిరి "కొరియాపై దాడిచేసి, తిరిగిపోయే చైనా బాంబరు విమానాలను వెన్నంటి తరిమే విషయంలో సంప్రతింపులు జరుపకుండానే సత్వర నిర్ణయం తీసుకొనవలసిన అగత్యం ఏర్పడవచ్చును ఆదాడు సమితి సైన్యాల క్షేమం దృష్ట్యా నిర్ణయం తీసుకొనవలెను"

మెకార్థర్ సంకల్పం

చికాగో, ఏప్రిల్ 27 కొరియా యుద్ధం విషయంలో తాను వాస్తవికమని భావించుచున్న దృక్పథమును ప్రపంచించుటకుగాను శాంతిశక్తుల పాటు పడగలనని మాజీ సుప్రీం కమాండరు జనరల్ మెకార్థర్ నేడిచ్చట జరిగిన బ్రహ్మాండమైన సభలో ఉపన్యసించుచు అన్నారు ఈసభకు 50 వేలమంది ప్రజ హాజరైనారు

కొరియా యుద్ధములో చైనా ప్రవేశించిన అనంతరం కొత్తపరిస్థితులు ఏర్పడినాయని, కాని ఈపరిస్థితులకు అనుగుణమైన రాజకీయ విధానము మాత్రము అవలంబించలేదని, అందువలన అద్భుత అమెరికన్ సైనికులు అమితమైన నష్టములకు గురియగుచున్నారని ఆయన వివరించిరి

కొరియాలో అమెరికా విధానం ఎట్టిదిగా వుండాలో వివరించుచు జనరల్ మెకార్థర్ ఇలా అన్నారు చైనా అచ్చట అన్యాయముగ యుద్ధములో ప్రవేశించినది దానిని ఓడించి విజయము సాధించుట యన్న దేమన విధానమై యుండవలెను ఈ విజయమును అమిత నష్టములకు లోనుగాకుండ సాధించుటకు వీలైన ఆయుధ సంపత్తి మన సైన్యములకు అందజేయవలెను

కొరియా యుద్ధాన్ని విస్తృతం చెయ్యాలి

ఫిలిప్పీన్ కాంగ్రెస్ నాయకుల ప్రచారం

మనిలా ఏప్రిల్ 27 మంచూరియాలో వున్న కమ్యూనిస్టు విమానస్థావరాలపై దాడి చేయగల విసులుబాట్లు సమితి బలాలకు కలించాలని ఫిలిప్పీను కాంగ్రెస్ నాయకులు నేడు ప్రచారం ప్రారంభించారు

సమితి గనుక ఇందుకు అంగీకారమును చూపకపోయిన పక్షమున, ఫిలిప్పీను బలములను కొరియానుండి ఉపసంహరించ వలసినదిగా తాము కాంగ్రెస్‌లో ఒత్తిడి తేగలమని ఈనాయకులు బెదరించు చున్నారు

అధ్యక్షునితో బరోడా మహారాణి సంభాషణ

న్యూఢిల్లీ, ఏప్రిలు 27 బరోడా మహారాణి శ్రీమతి శాంతాదేవి నేడు అధ్యక్షుడును డా॥ రాజేంద్రప్రసాదుగారిని కలిసి కొని మాట్లాడెను

అధ్యక్షుడు నేటి సాయంకాలము 'గాంధి మహాత్ముని జీవిత చరిత్ర' చలనచిత్రమును తిలకించెను

అవశ్యం, అమాంతం ఒకేసారి....



అన్నివస్తువులమీదా కంట్రోళ్లు అవశ్యం, అమాంతంగా రద్దుకావాలని రంగాగారి వాదన; క్రమక్రమంగా రద్దుకావాలని సిద్ధాగారి వాదన 'న్యూఫీల్డ్ హెరాల్డ్' నుండి

శాసనసభా సభ్యత్వాలు

రాజీనామానివ్వనవసరంలేదని ప్రజాపార్టీ అభిప్రాయం

విజయవాడ సమావేశ వివరాలు

విజయవాడ, ఏప్రిలు 28 ప్రజాపార్టీవారు సత్యనారాయణపురంలో నేడు దయం సమావేశమై చిత్తు తీర్మానములు తయారు చేసిరి పార్టీ ఆదర్శాల కార్యక్రమం గూర్చి తెలుపు యీతీర్మానంపై చర్చ నేటి సాయంకాలం సభలో జరుగును ఉదయం సభలో చదువబడిన చిత్తు తీర్మానము యీదిగువ రీతిగలదు

"ప్రజాపార్టీకి బాపూజి నిర్దేశించిన నిర్మాణకార్యక్రమం ఆదర్శములందు పూర్తిగ నమ్మకం గలదు వాటిని మంత్రివర్గం వారు పూర్తిగ అతిక్రమించి అవినీతి, అసమర్థత స్థిరమైనవిగా అందుచే ప్రజాపార్టీ సభ్యులు తాము ఎన్నుకొనబడిన శాసనసభా సభ్యత్వ స్థానములకు స్థానిక సంస్థలందు సభ్యత్వములు వదలుకొనవసరం లేదు కాంగ్రెసు పేరుతో నుండి బాపూజీ నియమాల నతిక్రమించినసభ్యులు అట్టి ఎన్నిక స్థానములందుండుటకు అర్హతకోల్పోయిరి కనుక వారి రాజీనామాల నిచ్చి తిరిగి ఎన్నికకు నిలవవలసియుండును ప్రజల విశ్వాసము తమకింకా యున్నట్లు వారే రుజువుచేసుకొనవలసి యుండును"

పార్టీ సభ్యత్వమునకతీతయారుచేసినప్రమాణ పత్రము యిట్లు గలదు - బాపూజీ సూచించిన ఆదర్శముల ప్రకారం స్వాతంత్ర్యము నిజమగు సురాజ్యము ప్రజారాజ్యము స్థాపించుటకై పాటుపడుచు, ప్రజాపార్టీలో సభ్యత్వమును పోషించుచున్నాను

మదరాసూ ప్రభుత్వమువారు విద్యాపన్ను వసూలుచేయుచు దానినంతా గ్రామ సీమలందు విద్యకై వినియోగించుటలేదు గావున, ఆపన్ను వసూలుచేయరాదని కోరుచు పోరాక తీర్మానం గలదు

చేనేతవారి కష్టములయడ సానుభూతి తెల్పుచు చేనేతకాంగ్రెసువారి సత్యాగ్రహోద్యమమును బలపరచుచు, నేలం చేనేత కాంగ్రెసు వారిపై సెక్యూరిటీ - నిర్బంధ చర్యలు తొలగించాలనియు, తగినంత నూలు సప్లయి చేయగోరుచు పోరాక తీర్మానం చేయబడెను

ధరలు వస్తువుల కంట్రోళ్ళగూర్చి బాపూజీ సిద్ధాంతములయందు విశ్వాసం ప్రకటించుచు, కంట్రోలు విధానం తొలగింపగోరుచు, ప్రజలు యిక్కట్టులు బాపతేగు కార్యక్రమం సూచించుటకు యీ దిగువ సభ్యులుగల ఒక కమిటీ నిర్ణయించబడెను. కమిటీవారు మే ఆఖరులోగా నివేదిక పంపెదరు:—

శ్రీ టి ప్రకాశం, ప్రభృతులు రంగా, శ్రీ పరశురామ నాయుడు, బి ఎస్ మూర్తి, తిమ్మారెడ్డి, తెన్నేటి విశ్వనాథం, పందిరి సత్యానందం, డా॥ ఎడ్వర్డ్సు, వి వి రమణగార్లు

కమిటీవారు ప్రజాహృదయ మాకర్షించగల పరిపాలనా విధానం సూచింప కోరబడిరి.

పశ్చిమకృష్ణ డెమాక్రటికు పార్టీ స్థాపించుటకు యీ దిగువవారు ఉపసంఘంగా నియమింపబడిరి —

టి వి ఎస్ చలపతిరావు, కాట్రగడ్డ పిచ్చయ్య, కాకర్ల నిజనార్జనరావు, అరికపూడి వెంకటనారాయణ, లింగంనేని పెదకుటుంబరావుగార్లు.

మదరాసు కౌన్సిలు కోరిన ప్రకారం జనరలు ఎన్నికలు వాయిదా వేయరాదని సూచించుచు, ఎన్నికలు జరిగేలోగా మంత్రులు రాజీనామా నివ్వాలని కోరుచును, మరిరెండుతీర్మానములు ఎవరో ప్రతిపాదించగా అధ్యక్షులు అప్రస్తుతమని త్రోసివేసిరి

తీర్మానములను బలపరచుచు శ్రీకోటిరెడ్డి, ఓబులరెడ్డి, వడింపల్లి నరసింహారావు బి ఎస్ మూర్తి, కొమ్మారెడ్డి సూర్యనారాయణగార్లు ప్రసంగించిరి

శ్రీ కొ లింగరాజుగారు ప్రకాశం రంగావర్గాలవారు పూర్తిగ ఐక్యమై ఎట్టి భేదాభిప్రాయానికి తావివ్వక ప్రవర్తించాలని హెచ్చరించిరి

రంగాగారు తమ ప్రసంగమున పక్షపాతమిత్రులను నమ్మి తాను మోసపోతి ననియు వారి నెవ్వరు విశ్వసింపరాదనియు నుడివినట్లు తెలియుచున్నది

పార్టీలో మెత్తం 250 మంది సభ్యులు గలరనియు, రాష్ట్రకాంగ్రెసు సంఘ సభ్యులలో 40 మంది మాత్రం యిప్పటికి సంతకం చేసిరనియు తెలుపబడెను

పార్టీతరఫున ఒకదిన పత్రిక స్థాపించాలని రంగాగారు కడు దీర్ఘంగా ప్రసంగించిరి సభలో రూ 10000 వసూలు చేయబడినట్లు తెలియుచున్నది అందుకు తగు ఏర్పాటులు చేయగలమని ప్రకాశంగారనిరి

నెహ్రూపై రంగాగారి ఆరోపణ

ప్రకాశం, రంగాగారల అనుయాయులు నిన్నటి దినం సమావేశమై, పశ్చిమ కృష్ణాలో తమకెంత బలమున్నదీ చర్చించుకొనిరి పశ్చిమ కృష్ణా నుండి ప్రదేశ్ కాంగ్రెసు సంఘమునకు ఎన్నికైన ఎనిమిది మంది ప్రతినిధులలో ఒక్క పెద్దర్ల వెంకట సుబ్బయ్యగారు మాత్రమే యీ సమావేశమునకు హాజరైనారు సమావేశ ప్రారంభములో, అర్జికపూడి వెంకట్రామయ్యగారు లేచి, ప్రజాపార్టయైనా, తన కార్యక్రమములను ప్లాను ప్రకారం అమలు జరుపుకుందామా ఈ పార్టీ వ్యవహారాలలో రంగాగారు, స్వయంగా శ్రద్ధ తీసుకొని పని చేసెదరా? అల్పులకు అధికార పదవులు కట్టపెట్టబడునా? అని రంగాగారిని ప్రశ్నించిరి. ఈ ప్రశ్నలకు రంగాగారు సమాధాన మొసంగుచూ, దురదృష్ట వశాత్తు యిలాంటి పొరపాట్లన్నీ, ఇదివరలో జరిగినవనీ, ఇకనుంచీ తామక్కడనే ఉండి, స్వయంగా శ్రద్ధ తీసుకొని, అర్హతలేని వారెవరూ, అధికార పదవుల కెక్కకుండా చూచెదనని హామీ యిచ్చిరి

నెహ్రూగారి అభీష్టానికి వ్యతిరేకంగా తాను, టాండన్ గారిని బలపరచితి నని, అందుకు తనపై ప్రతీకారంగా, నెహ్రూగారు, ఆంధ్ర కాంగ్రెసును రద్దుచేయించారనీ, యిక్కడ కడపటి పరిణామములన్నింటికీ తామే బాధ్యులైనారని, రంగాగారు, యీ సందర్భమున చెప్పినట్లు తెలియుచున్నది నెహ్రూగారి నాయకత్వమును వదలుకొనుచూ, తాము వారికి సుదీర్ఘమైన లేఖ వ్రాసినట్లు గూడా రంగాగారు సమావేశంలో వెల్లడించినట్లు తెలియుచున్నది ప్రకాశంగారు సభ్యుల ప్రశ్నలకు సమాధాన మొసంగుటకు ప్రయత్నించగా మీ ప్రవర్తన గురించి మాకు సంతృప్తి లేదు అని సభ్యులనిరి

మే 2 వ తేదీన ప్రకాశంగారు ఢిల్లీ వెళ్లుచున్నారు, తామీ ప్రాంతములలోనే ఉండెదనని రంగాగారు ప్రకటించిరి (స్వ వి)

శుక్రవారం సమావేశం

ప్రజాపక్షము రెండుమారులు సమావేశమైనది; ఉదయము పూట బంగళాలోను, సాయంకాలంపూట సత్యనారాయణ పురములో నన్నపనేని వెంకట సుబ్బయ్యగారి యింటి ఆవరణలోనూ ఈ సభలు జరిగినవి

అసలు ఈ సాయంకాలము జరుగునది విషయ నిర్ణయ సభయని ఆదిలో ప్రకటింపబడినది కాని, బయట జన మెక్కువైపోయి లోపలికి బలవంతంగా త్రోసుకొని వచ్చుట చేత దానినే బహిరంగ సభగా మార్చివేసిరి

పెదకుపాడ వెంకట నరసింహంగారు ఉపన్యసించిరి కాంగ్రెసు మంత్రులు స్వప్రయోజనా కాంక్షుల చేతులలో పడిపోవుట చేత ప్రజల కొరికకు సర్వాత్మనా అవను కూలఘటితములే ఎదురవుచున్నవని తాము తెలిపిరి

పిమ్మట ప్రకాశం పంతులుగారు మాట్లాడుచు, తిండి బట్టల సమస్యలలో నెహ్రూ ప్రభుత్వము ఎట్లు విఫలమైనదీ వివరించిరి పక్షము రోజులలో ఏదో ఒక నిర్ధారణకు వత్తుమని తమిళ నాయకులు వాగ్దానము చేసినారని తనదగ్గరకువచ్చి మాట్లాడివెళ్లినారని కూడ వారు చెప్పిరి

పాయంకాలము సుమారు 7 గంటలకు బహిరంగసభ విషయ నిర్ణయ సభగా మారిపోయినది జిల్లా ప్రతినిధులు మాత్రమే సభలో మిగిలివారు నూత్న పక్షము యొక్క లక్ష్యముల స్వరూప స్వభావములు ఈ సమావేశములో చర్చింప బడునని తెలపడు చున్నది

360 శేర్ల బియ్యం స్వాధీనం

నెల్లూరు, ఏప్రిలు 26 కోవలూరు నుండి పర్మిట్ లేకుండా సెం 32 ప్యాసింజర్ మొదటి తిరగటి పెట్టెలో మదరాసుకు దొంగతనంగా రవాణా అవుతున్న 682 శేర్ల బియ్యమును గూడూరువద్ద పోలీసువారు పట్టుకొనిరి విచారణజరుగుచున్నది స్వ వి

కూచ్ బీహారు సంఘటనలపై విచారణ

పార్లమెంట్‌లో హోంశాఖామంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 కూచ్ బీహారులో ఇటీవల జరిగిన పోలీసు కాల్పుల గురించి నిష్పాక్షికంగా తక్షణమే చర్యాప్తు జరపవలసిందని తాము ఉత్తర్వుచేసినట్లు హోంశాఖామంత్రి శ్రీ కె సి రాజగోపాలాచారిగారు పార్లమెంటులో ఈసేళ ప్రకటించిరి

"ఈ విచారణ అందరికి సంతృప్తికర మగునట్లు న్యాయ బద్ధంగా జరిగించవలెనని మేము కోరుచున్నాము, ఈ విచారణవల్ల తప్పొప్పులు తేలటం మాట అలావుండగా అక్కడి పరిస్థితులను కుదటపెట్టడానికి పరిపాలనాదృష్ట్యా తాము ఇకముందు తీసుకోవలసిన చర్యలేమిటో ప్రభుత్వం నిర్ధారణ చేసుకోడానికి వీలవుతుంది ప్రభుత్వ వ్యతిరేకమైన వర్గాలు కొన్ని ఈ దర్యాప్తును సరిగా సాగనివ్వకుండా అడ్డుపాట్లు వెయ్యాలని సంకల్పించినట్లు వార్తలు వచ్చుచున్నవి ఈ వార్తలు నిరాధారాలనీ ఇటువంటి క్లిష్ట కార్యనిర్వహణలో కతులుమాని అన్నివర్గాల వారూ సహకరించగలరనీ ఆశించుచున్నాను"

"అందరి సహకారమూ లభించగలదని ఆశించుచున్నాను"

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుల ఆశయం

చెన్నపట్నం, ఏప్రిల్ 28 "ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ నిర్మాణములో అందరి సహకారము లభించగలదని ఆశించుచున్నాను అందరి సహకారమూ ఆర్థించుచున్నాను పండొమ్మిది స్థానములలో తొమ్మిదిస్థానము లిచ్చెదమని మేముచేసినసబబైన ప్రతిపాదనకు ఇంతవరకు ప్రకాశంగారం గా వర్గమునుండి నాకు ఎట్టిసమాధానమునూ చేరలేదు వారవచ్చి పొల్గొని, మాతో సహకరించిన సంతోషించెదము అది సాధ్యము కానిచో లేపటికార్యక్రమము యథాప్రకారముగా సాగిపోవలసినదే ఎంతమాత్రమునాగజాలదు" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు విజయవాడలో మూడురోజులు ఉండి మద్రాసుకు తిరిగివచ్చిన అనంతరము తెలిపిరి

ఆంధ్రకాంగ్రెస్ కార్యాలయ వ్యవహారములను, పునర్నిర్మాణమును, ఆయా ప్రదేశములలోఉన్న శాఖా కార్యాలయముల సౌష్టవమైన పద్ధతులలో ఏర్పరచు విషయమును సంజీవరెడ్డిగారు పరిశీలించిరి గత నాల్గేళ్లలో జరిగిన జమా ఖర్చుల స్థూలముగా తనిఖీచేసిరి తాము విజయవాడలో ఉన్నప్పుడు శ్రీ కాళేశ్వరరావుగారితమను దర్శించి సంఖ్యార్థముగా సహకరించెదమని చెప్పినారనియు తామువారి ఇంటికి వళ్ళి వారిని దర్శించి చాలా సేపు కాంగ్రెసును బలిష్ఠమొనర్చు విషయము చర్చించితిమనియు, అగ్రనాయకులైన అంజయ్య ప్రభృతులు గూడా తమకు సంపూర్ణ సహకారము నిచ్చి కాంగ్రెసును జయప్రదముగా నిర్వహించుటకు తోడ్పడెదమని తెలిపినారనియు సంజీవరెడ్డిగారు తెలిపిరి కాంగ్రెసు శ్రేయస్సును కోరేవారందరి సహకారము తమకు తప్పక లభించగలదని ఆశించుచున్నామనిరి

కాంగ్రెసునుంచి రాజీనామాలు

ఇంతవరకు కాంగ్రెసునుంచి విశ్వనాథం గారి రాజీనామా ఒక్కటే అందినదనియు, భిన్నాభిప్రాయము కల్గినను సౌమ్యముగా వర్తించువారైనచో వారి పంథానే అవలంబించవలసి ఉన్నదనియు, విశ్వనాథంగారి రాజీనామా వారితో ఏకీభవించువారికీ, ఏకీభవించనివారికీ, సహృదయులైనవారందరికీ విచారము కలిగించగలదనియు, వారు కాంగ్రెసులో ఉండుట వారికీ, కాంగ్రెసు శ్రేయస్కరమని సంజీవరెడ్డిగారు మరో ప్రశ్నకు సమాధానమిచ్చిరి ఇంతవరకూ ఎన్నికైనఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సభ్యులనుండి ఇరవై, ముప్పయి మధ్య కాంగ్రెసునుండి రాజీనామా నిచ్చినటుల తమకు వార్తలు వచ్చినవనియు, కాంగ్రెసు నుంచి రాజీనామా నిచ్చు విపరీత సూర్మును కాంగ్రెసు శ్రేయస్సును కోరువారెవ్వరూ అనుసరింపరనియు, అధిక సంఖ్యాకులైన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుసభ్యులు కాంగ్రెసును బలిష్ఠమొనర్చుటకు తమతోసహకరించుటకు సంసిద్ధముగా నున్నపుడు కొద్ది మంది సహకారము చేయలేని పక్షమున అధిక సంఖ్యాకుల నిర్ణయమునకు కట్టుబడి ఉండుట తప్ప వేరు మార్గము తమకు లేదని కాంగ్రెసు నుంచి రాజీనామా నివ్వదలచుకున్న వారు ఆ పని చేసే ముందు జాగ్రత్తగా పదిపార్లు ముందు వెనకా ఆలోచించుకొనుట మంచిదనియుసంజీవరెడ్డిచెప్పిరి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుసభ్యులుకొందరుమద్రాసు వచ్చిరి రేపువంటి గంటకు రాజాజీహాలులో సంజీవరెడ్డిగారి అధ్యక్షతను జరుగు ఆంధ్రప్రదేశ్ సర్వసభ్య సమావేశమున ఆంధ్రకాంగ్రెసు కార్యవర్గ నిర్మాణము, అఖిల భారత కాంగ్రెసు సభ్యుల ఎన్నికజరుగును

మద్రాసు మతాదాయాల చట్టానికి బదులు ఆర్టినెన్సు

చెన్నపట్నం, ఏప్రిల్ 28 ఏప్రిల్ 29న రద్దు అగుచున్న 1946 లో సవరింపబడిన తీవ మద్రాసు మతాదాయాల చట్టము (సెం 10) 1944 తిరుపతి తిరుమల దేవస్థానం చట్టం, 1946 మద్రాసు హిందూ మతాదాయాల చట్టమును మద్రాసు గవర్నరు పునరుద్ధరిస్తూ ఆర్టినెన్సును 27వ తేదీన జారీచేసిరి ఆర్టినెన్సు అమలులో ఉండేవరకు ఈ చట్టములు ఉండును.

చేనేత సత్యాగ్రహం

మదరాసు, ఏప్రిలు 28 చేనేతకాంగ్రెస్ సత్యాగ్రహ వాలంటీరులు 11 మంది అనంతపురంజిల్లాకు చెందినవారు నేడు బయలుదేరగానే మింటుపేటియందు, రాయపురం హైరోడునందు అరెస్టు చేయబడిరి

నిన్న అరెస్టు చేయబడిన 16 మంది రాత్రి 10 గం విడుదలచేయబడిరి భిక్షాటనకుబయలుదేరిన సత్యాగ్రహులను రాత్రి మదరాసునకు 85 మైళ్ళ దూరంలో పోలీసులు విడిచిరి వారు నేడుదయం శిబిరం చేరిరి నిర్బంధకాలమున వాలంటీరు లెవ్వరికి పోలీసులు భోజనం పెట్టలేదు

కమ్యూనిస్టు అగ్రనాయకుని అరెస్టు

సికిందరాబాదు, ఏప్రిలు 27 హైదరాబాదులో కమ్యూనిస్టు ఉద్యమానికి మూలస్తంభముగా వెలిగిన డాక్టరు రాజబహదూరు నేడు నల్లగొండ జిల్లాలోని అబ్రాజ్ కొండ గుట్టలలో 24 వ తేదీ రాత్రి అరెస్టయినట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చినది అతడు పోలీసుచర్య నాటినుండీ అజ్ఞాతముగానే తిరుగుచున్నాడు

బొంబై వెండిబంగారు మార్కెట్

బొంబై, ఏప్రిలు

ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1951 సం॥ ఏప్రిల్ 29-వ తేదీ, ఆదివారము

32

'ఎమ్మల్నీ, మీ మతాన్నీ ఆశ్రయించుకుని, తినువు పెళ్లిదీసుకోవాలని తాపత్రియపడ్డ మీ స్వంత 'గొత్తె' - మీ ముందలగల అమాయకపు పసువు, పెద్దపులివచ్చి దానిపైన బడి పీక్కుతింటూవుంటే, మీకేమీ సంబంధంలేనట్టు మెదలకుండా చూస్తూ వూరుకున్నారు—ఆ జంతువు కాస్తా చావనే చచ్చింది. కనీసం దానిబిడ్డనైనా కడుపులో పెట్టుకుని రక్షించటం మీ కనీసధర్మం'

'మందా, గొత్తే, అంటూలేవిటి టేమూజిన్‌ఖాన్—నాకు, గొత్తెలు, మందలు లేవే?'

'మీ క్రిస్టియన్ బిషప్పులు మీ అందాలోవున్న క్రిస్టియన్ మతస్థులనందర్నీ గొత్తెలంటారనీ, వాళ్లందరికీ తాము గొత్తెల కాపర్లనీ అనటం విన్నానులెండి—అందుకని ఆమాట వాడాను'

'నా అందాలోవున్న యెవర్ని పెద్దపులి చంపిందంటారూ?'

'అప్పుడే ఆకథంతా మీకు మరపుకు వచ్చేసిందా యేమిటి బిషప్‌జీ?—మళ్లీ మాట్లాడుతున్నదీ — హియాఖాటూన్ను గురించి—పెద్దలు—యిలాంటి చిన్న చిన్న విషయాలు తమకు జ్ఞాపకం వుండవు?

ఆ మాట వినగానే, ఆ నెస్టోరియన్ క్రిస్టియన్ బిషప్పు రబ్బన్‌టా గతుక్కుమన్నాడు, గుదిబండలా మెల్లో తగిలించుకోబోతున్న ఆ బంగారు శిలువను అలా బల్లమీద పారేసి, కంగారుగా టేమూజిన్ దగ్గిరికి వస్తూ—గొంతు వినిపించీ వినిపించని మంద్ర స్థాయిలో, గుసగుసగా

'ఆ రహస్యం మీకెలా తెలిసింది టేమూజిన్‌ఖాన్?'

'రబ్బన్‌టాజీ!—మీ విజ్ఞానం వాసవాసా కొడుతోంది'—

'ఆఁ! యేవిటీ అంటున్నారూ!—నా విజ్ఞానం వాసవాసా కొట్టడమేవిటి!'

'మీరు నాదగ్గిరికి వస్తుంటే యేదో వాసన వేస్తోంది లెండి—తిమరేదో చాలా విజ్ఞానవంతులని విన్నాను—విజ్ఞానమంటే యేవిటో తెలియని బంజరు మనిషిని కావటంచేత, ఒక్కళ్ళ దానివాసనే నేమోననుకున్నాను—'

రబ్బన్‌టా, పంపంగినూనె రాచుకున్న గడ్డాన్ని కొనగోట పవరదీసుకుంటూ—అంతేగదా మరేమన్నా కలవరపడ్డానా లెండి—ఇంతకూ, నా ప్రశ్నకు సమాధానం చెప్పారుకారు'

'బిషప్‌జీ!—నాదగ్గిర రెండు చిడతగండ్లున్నయ్—అవి యెప్పుడూ నావెంటనే తిరుగుతూవుంటై అని చెప్పేవేళకా నా పక్కలో పడుకుని నిద్రపోతే—నేను ఆ చిడతగుండ్లు రెంటికీ మధ్యగా పడుకుని, నా ఒంటిమీద చెయ్యి వేసుకుని హాయిగా నిద్రపోతూ వుంటాను—మానవ జాతిని మాత్రం నేను అలా నమ్మి అదమరిచి బ్రతికలేను ఎంతజాగ్రత్తలోవున్నా ఏ పక్కవాటునుంచో ఒక దొంగదెబ్బ తగులుతూనే వుంటుంది చిడతపుల్ల విషయంలో మనకు యేభయ మక్కర్లేదు వాటికి యెప్పుడు కోపమొస్తుందో మనకు తెలుస్తుంది వాటికి మనమీద కోపమొస్తే, మన వంక చూచి పెద్దపెట్టున గర్జించుతై, 'చంపుతా జాగ్రత్త' అని ముందుగా హెచ్చరించుతై మనకు గనుక తాహతువుంటే వాటిమీద తిరగబడి పోరాడవచ్చు—లేకపోతే నెమ్మదిగా పక్కకు తప్పుకొని ప్రాణం దక్కించుకోవచ్చు, మానవ మృగాలు మాత్రంఅలాంటి అవకాశాలివ్వవు పైగా లాలనచేసి దువ్వి మైమరపులో వున్నామని తెలియగానే యేదో డొక్కలోకో పంజా విసిరి హత్య చేస్తయ్—మానవ జాతిలో మోసం చెయ్యని జంతువంటూ చాలా అరుదు'

'మోస మేవిటిఖాన్—మీరు మాట్లాడుతున్న దేవిటో నాకు అర్థం కావటంలేదు'

'మోసం గాక దీన్ని యేవంటారు—బిషప్‌గారూ—నెమ్మదిగా పన్ను దువ్వి ఆ రహస్యాన్ని బయటపెట్టిన వ్యక్తి యెవరో తెలుసుకోవాలని చూస్తున్నారు ఆ కొత్త పేరు తెలుసుకుని, నెమ్మదిగా తుఘ్రుల్‌ఖాన్ చెవిలో వేసి, ఆ అమాయక జీవిని యేగండ్ర గొడ్డలితోనో నరికించి చెయ్యాలని చూస్తున్నారు—మోసంకాకపోతే, దీనికి మీరు మరో పేరేదైనా పెడతానంటే పెట్టండి, నాకు అభ్యంతరం లేదు'

'నాకు అలాంటి అభిప్రాయ మేమీ లేదు—ఊరికే తెలుసుకుందామని అడిగాను'

'తెలుసుకున్నందువల్ల మీకు కలిగే ప్రయోజన మేవిటి గానిండీ—ఇంతకూ అబికా విషయంలో మీరు చెయ్యగలిగిందేమన్నా వున్నదంటారా-లేక, తల్లికి మల్లే ఆ అభాగ్యురాలుకూడా ఊరిబోసుకుని ఆత్మహత్య చేసుకు చావవలసిందేనా?'

'ఖాన్‌జీ! మీకు సర్వం తెలిసివుండికూడా నాఅసమర్థతను నానోటివెంట పలికించి ఆనందించాలని చూస్తున్నారు హియాఖాటూన్ అలా పరిపేదన పడుతూవుండటం కళ్ళారా చూస్తూ కూడా ఏమీచేయలేని అసమర్థుడుగా చేతులుముందుకు చెట్టుకునిఊరుకోవలసివచ్చింది జీసస్ ప్రభువు ఆ విణ్ణిఉద్ధరించటానికి నాకు యే మార్గాన్ని ప్రబోధించి దారిచూపారు కారు?'

'హియాఖాటూన్ను మీరు రక్షించలేక పోతే మరేంచిచారించవలసిన పని గానుండి, ఆవిడ యీ కోటలోనుంచి తప్పించుకుని, తనభర్తదగ్గిరికి పారిపోవటానికి సర్వ ప్రయత్నాలు సిద్ధంచేసుకుంది, మతగురువులనీ, భగవంతుని ప్రతినిధులనీ, తండ్రిలాంటి వారనీ తమదగ్గిర సెలవుతీసుకు వెడదామని వచ్చింది, మీమీదా, మీ మతంమీదా అలాంటి విశ్వాసంతోవున్న అలాంటి అమాయకురాలిని విరుగ ఆ విధంగా తుఘ్రుల్‌ఖానుకు తిరిగివప్పగింత చేయకుండావుంటే కొంత బాగుండే దనుకుంటాను—ఆ హత్యజరగటానికి సావకాశంవుండేది కాదు ఇంతకూ మీరుయాత్రం యేమిజేస్తారులెండి, అలా అప్పగింతచేసి చంపించమని జీసస్ మిమ్మల్ని ప్రబోధించి వుంటాడు— దానికి యెవరేం జేస్తాం?'

'ఆ విషయంలో నేను సక్రమంగా నేప్రవర్తించానను కుంటాను ఖాన్‌జీ!—సామాన్య పౌరుడుగా నా పౌరధర్మాన్ని నేను నిర్వర్తించాను, తుఘ్రుల్‌ఖాన్ ప్రభువు నాకు తెలిసిన రాజకీయరహస్యాన్ని ప్రభువుకు 'తెలియజేయకుండా దాచటం రాజద్రోహ మౌతుంది రాజద్రోహాన్ని యే మతమూ అంగీకరించదు?'—

'అవును గురూజీ! మతాలు అంగీకరించేదల్లా - అమాయకప్రజను హత్యచేయటాన్ని ఒక్కదాన్నే—నేను ఆ విషయాన్నియింతప్పటినుంచీ గమనించుతూనే వున్నాను'

'ఆ హత్యకుబాధ్యుడు తుఘ్రుల్‌ఖాన్—దాంతో నాకెలాంటి ప్రమేయమూ లేదు'

'మీరు అక్కడే పొరబడుతున్నారండీ! ఆ బాధ్యతను అంగీకరించటానికి తుఘ్రుల్‌ఖాను మాత్రం సిద్ధంగావున్నాడనా మీ

వూహ?— హియాఖాటూన్ తన గొంతుకు తాను స్వయంగావురిబెట్టుకు చచ్చింది దీల్లో తుఘ్రుల్‌ఖాన్ చేతులు రక్తసంకీలములైంది మాత్రం యేమివుంది?— ఏదో అయిపోయిందేదో అయిపోయింది ఇప్పుడు ఆవిణ్ణిగురించి విచారించిమాత్రం లాభ మేమిటి చచ్చినమనిషి మళ్ళీ తిరిగి రాదు గదా? పాపం ఆవిడ సంతానాన్నయినా కాపాడి పుణ్యం కట్టుకోండి మతగురువులూ, పీఠాధిపతులూ, లోకరక్షకులూ, మహాజ్ఞానులూ,-మీవంటి మహామహులంతా యిక్కడ వుండికూడా, తల్లితోపాటు అబికాకూడా ఆత్మహత్య చేసుకు చస్తుంటే చూస్తూ వూరుకున్నారంటే అది మీకుగాని, మీ మతాలకు గాని యేమంత గౌరవంగా వుండదు'

'అబికా ఆత్మహత్య చేసుకోవటం మంచిది కాదు'—

'హియాఖాటూన్ మాత్రం అలా ప్రాణం తీసేసుకోవటం హర్షించదగిన విషయమా? కాబి, మనం చూస్తూ వూరుకుంటూవుంటే ప్రతిదీ అలా జరిగిపోతూ వుంటై—అందుకే అడుగుతున్నాను—అబికాను మీరు, ఎలా గోలా, రక్షించామనిఎంచుకోండి—మీకీర్తి ఆచంద్ర తారకంగా వుంటుంది

'తుఘ్రుల్‌ఖాన్ చండీశాసనుడు—ఆయనకు యిష్టంలేనిదాంట్లో మనం చేయగలిగిందేమీ వుండదు'

'తుఘ్రుల్‌ఖాన్ క్రైస్తవమతం పుచ్చుకున్నాడని మీరు చెప్పుకుంటున్నారు ఆయన పేరుకూడా మార్చి, 'పెద్దర్‌జాన్' అని పిలుచుకుంటున్నారు అతను అధర్మంగా సంచరించుతున్నప్పుడు మతగురువుగా ఆయన్ను మీరెందుకు శాసించకూడదు?'

'అధికారం చేతిలోవున్న మహారాజుల మీద మతాధికారుల శాసనాలేమిపని చేస్తయ్ ఖాన్‌జీ!'

'మహారాజులమీద చెలామణీ కాకపోతే ఈ మతాలన్నీ అమాయకప్రజల్ని గొంతులు నొక్కి రాజులకూ, రాణీలకూ, బానిసలుగా తయారుచేసి కూర్చోబెట్టటానికా స్వామీ!'

'టేమూజిన్‌ఖాన్! యిన్ని మాటలెందుకు నేనొక్కటి చెబుతున్నాను వినండి; తుఘ్రుల్‌ఖానుకు వ్యతిరేకంగా మాట్లాడితే తాహతులేక నామందలో వున్న నా స్వంత గొత్తె నశించుతూవుండటం కళ్ళారా చూస్తూ అసమర్థతచేత మెదలకుండా ఊరుకున్నానని మీకు తెలిసివుండి కూడా, ఇప్పుడు అటు ఎటో మందతప్పిపోయిన, దాని సంతానాన్ని కాపాడటానికి ప్రయత్నించి, అనవసరంగా నా మెడకు ఉరితెచ్చుకోమంటారేమిటి? అది ఆ శాద్ధ భిక్షువులు చూసుకోవలసినపని — ఆ చెడదంతా నా నెత్తిమీదికి తెస్తానంటారేం?

'అబికా బౌద్ధమతం పుచ్చుకున్నదని మీకా బెంగ అక్కర్లేదు—కావలిస్తే మతం మార్చుకుంటుంది'

'అయినా తుఘ్రుల్‌ఖానుకు వ్యతిరేకంగా నేను చెయ్యగలిగిందేమీలేదు'

టేమూజిన్ నెమ్మదిగా లేచి చిరునవ్వు నవ్వుతూ ఆయన దగ్గిరికి వెళ్లాడు చనువుగా భుజాలమీద చేతులు వేసి రహస్యంగా చెవిలో ఇలా చెప్పాడు

'మీరు సావధానంగా ఆలోచించుకోండి—వెనక మీరు చెప్పిన పరతు లన్నిటికీ అబికా వప్పుకుంటున్నది'

రబ్బన్‌టా తెల్లబోయాడు

'ఆఁ! నేను చెప్పిన పరతులేమిటి?'—

'మతఛాయార్థుకుని మీతో లేచిపోయి వచ్చేస్తుంది, మీరు యూరపుకు తీసుకుపోయి పెళ్లి చేసుకోవచ్చు'

'ఆఁ!—వీరు మాట్లాడుతున్న దేమిటి టేమూజిన్ ఖాన్'

'బిషప్‌గారూ, మీరు నా గుండు లేనిపోని మొహమాటాలు పడకండి—ఎంత మతిగురువులైనా మీరూ మానవ మాత్రులే, మానవ సహజమైన వాంఛలు మీకూ వుంటై, మగవాడు అందమైన ఆడది తినకు కావాలనుకోవటంలో తప్పేమీ లేదు—అబికా అందంగా వుంటుంది—మీరువాంఛించటంలో ఎలాంటి దోషమూ లేదు, మీ మానవ స్వభావాన్ని నేను గౌరవించగలను'—

బిషప్ నెత్తీనోరూ బాదుకుంటున్నాడు

'అయ్యయ్యయ్యో! ఇవేం మాటలు ఖాన్—నేను ఆజన్మవిరాగిని నామీద యీ అభాండలుమంతా యేమిటి?'

అంతేవదా కా, "మీరు, మీరు" అంటూ మాట్లాడుతూన్న టేమూజిన్ చివాల్న గొంతు మార్చేసుకున్నాడు

'ఛీ ఛీ!—నీ మొహం తగలెయ్యా! ఇంతో అంతో ధీమా వున్న మగబ్రతుకు లోలోపల సంతోషించుతున్నాను ఇంత పిరికిపందతనమేమిటి? ఆడదానిముందు మాట్లాడినమాటను మళ్లా నాముందు చెప్పటానికి యెందుకురా అంతే గజగజలాడిపోతున్నావ్?—ఇలాంటి పిరికి వెధవ్వు ఆ అమాయకురాల్ని యిట్లు బయలుదేరదీసి తీరా అయినవచ్చి నా పైవచ్చినా యేమన్నట్లో త్రోసేద్దామనుకున్నావ్?, అంటూ చెడామడా దులిపేశాడు

రబ్బన్‌టా తలవంచుకుని గుడ్లనీరు గుడ్డుకుక్కుకుంటూ కిక్కురుమనకుండా కూర్చున్నాడు'

టేమూజిన్ చివాల్న లేచి చిరాగ్గా బయటికి వచ్చేస్తున్నాడు గది గుమ్మంలోకి వచ్చేసరికి చటుక్కున అతనికేదో ఒక అనుమానంతో చింది, చిటుక్కున వెనక్కుతిరిగి మళ్ళీ లోపలికి వచ్చాడు

'ఇదిగో! యీ ఉత్తరం చూశావా? ఇది నువ్వు అబికాకు వ్రాసిన ప్రణయలేఖ-నేను నీతో మాటలాడిన యీ విషయాలు గనుక ఎక్కడేనా పొరపాటున నోరు జారావా, దీన్ని కాస్తా ఆ తుఘ్రుల్‌ఖాన్ వెధవ మొహాన విసిరి నీ పునాది కదిలేలా చేస్తాను జాగ్రత్త! కపడ్‌దార్!' అంటూ దబాయించి బయటికి వెళ్ళిపోయాడు

రబ్బన్‌టా అక్కడున్న ఒక దివానీమీద కూలి, కుదుబడిపోయాడు

ఆ వెళ్ళటం వెళ్ళటం, టేమూజిన్, సరాసరి, చైనా చక్రవర్తుల రాజగురువు, శ్రీశ్రీశ్రీ సాంగ్‌సింగ్ దైవాంగ్ గయుఃశ్రీ పూజ్యపాదులు మకాం చేసివున్న మందిరానికి వెళ్లాడు తాను పూజ్యపాదుల దర్శనానికి వేచివున్నట్టు లోపలికి కబురుచేయించాడు లోపలికి రావలసిందిగా అనుజ్ఞ వచ్చింది

టేమూజిన్ లోపలికి అడుగుపెట్టాడు ఆ మందిరంయెంతో వైభవంగావుంది గోడలన్నీ టిమీదా జాతక కథలకు సంబంధించినఅనేక చిత్రాలు బౌద్ధచిత్రకారులు వ్రాసినవి కళ్లు మిరుమిట్లు గొలుపుతున్నయ్ ఆచిత్రాలలోని స్త్రీ పురుష సౌందర్యమూర్తులను చూస్తుంటే, తానేదో మరో దేవలోకంలోకి వచ్చినట్టు టేమూజిన్‌కు ఆనందం కలుగుతోంది అలాంటి దివ్యమూర్తుల సముఖంలో తాను మెరటుతనంగా ప్రవర్తించటం బాగుండదని అతని మనస్సులో వెలుగులేఖలాంటి ఒక చిన్న అభిప్రాయం దీపకళికలా ప్రభవించి చుట్టూ కాంతులు ప్రసరించుతోంది ఆ గదిలోకి అడుగుపెట్టేముందు అతని మనస్సులో రేగిన చిరాకంతా దువ్వి పరిడేసినట్టు స్థాయికి వస్తూంది

ఆ గది చివరిభాగంలో ఒక పెద్ద చలువరాతి వేదిక వుంది ఆవేదికమీద యక్షమూర్తులు చిత్రించివున్న వెండికోళ్ల హంసతూలికా తల్పం వుంది దానిమీద బంగారువర్ణంలో వున్న జిలుగు దువ్వలువలు ధరించి, భగవాన్ గుయుఃశ్రీ శేషతల్పంమీద పవళించివున్న మహావిష్ణువులాగు యోగనిద్రా ముద్రితులై కన్నులు మూసుకుని పవళించి వున్నారు చుట్టూ ఒక ఏడెనమండుగురు రాచకన్నెలు భగవత్పాదులకు పరిచర్యలు చేస్తున్నారు వారంతా, చైనా, టిబెట్, భారతదేశాలలోని అనేక ప్రసిద్ధ రాజవంశాలకు చెందిన మహారాజుల కన్నెలు కన్నాళ్లపాటు భగవత్పాదుల శిక్షణలో మెలగి శిక్షణపొంది రావలసిందిగా, తమతమ తండ్రుల ఆశీస్సులను పొంది, శ్రీవారి సేవ చేసుకుంటున్నారు వారు ధరించిన వస్త్రాద్యలంకారాలూ, మూర్ఖాలంకారాలూ, అన్నీ అజంతా చిత్రపటాల వైఖరిలో వున్నయ్ ఇరువురు పడుచులు పెరోకవైపున నిల్చుని పూజ్యపాదులకు విజామరలు వీస్తున్నారు, మరొక ఇద్దరు పాదాలొత్తుతున్నారు మరొక ఆయిదారుగురు దీపధూపాది నిర్వహణలు చూస్తున్నారు అలాంటి అందగత్తెలు చుట్టూ వున్నారన్న అజకూడా ఆయనలో కనుంచటంలేదు వారి అస్తిత్వాన్ని గుర్తించటానికి నిరాకరిస్తున్నారా యేవిటి అని అనుమానం కలిగేలాగు, అలా కనురెప్పలెత్తైనా చూడకుండా అంతర్ముఖులై వున్నారు ఆ స్త్రీలు పరిచర్యలు చేస్తున్నది ఏదేనా శిలావిగ్రహానికా, మానవదేహానికా అనే అనుమానం కలుగుతోంది

టేమూజిన్ వేదికను సమీపించి-మోకరిల్లి అభివాదం చేశాడు

వేదికమీద విజామర వీస్తున్న ఒక పడుచు

'సూటూ బోర్డా బట్టీ టెంగ్రీ ఖాన్‌ఖాన్ టేమూజిన్ అవతులై వున్నారు ప్రభూ!' అని పూజ్యపాదులకు నివేదించింది

గయుఃశ్రీ నెమ్మదిగా కన్నులు విప్పారు-ఆయన లేచి పక్కమీదనుంచి కాలు క్రింద పెట్టగానే ఆ కన్నెలంతా లోపలికి వెళ్లిపోయారు—బంగారుటందెల మంజుళింజితాలు, తాళగతులలో జిలుగు జిలుగా వినిపించుతూ దూరదూరమై నెమ్మదినెమ్మదిగా నిశ్శబ్దగర్భంలో లీనమై పోతున్నయ్

గయుఃశ్రీ భగవత్పాదులు వేదికమీద నిల్చుని, చెయ్యి గగనంవేపు సూచించుతూ

'రతుతు రతుతు బుద్ధస్త్వం' అని, పెట్లమందు అనతుడై మోకరిల్చున్న టేమూజిన్ను ఆశీర్వదించారు నెమ్మదిగా మెట్లుదిగివచ్చి టేమూజిన్ను భుజాలుపట్టుకుని లేవదీశారు

'ఖాన్‌ఖాన్‌జీ! ఏవిటేదో పనిమీద దయచేసినట్టున్నారు ఇలా యీ ఆసనం మీద ఉపవిష్టులు కండి'

ఇద్దరూపోయి చేరువలోవున్న పెరోదివానిమీదా కూర్చున్నారు

'బిడ్డా టేమూజిన్ తమతో ఒక విన్నపం చేసుకోవటానికి వచ్చాడు అనుమతి ఇవ్వండి'—

'అవశ్యం నాయనా! అంతకంటేనా'—



ఏ॥ రాయలసీమ డివిజన్ ఎంప్లాయీస్ యూనియన్ వార్షిక మహాసభ శ్రీ ఎం సీతారామనాయుడు గారి అధ్యక్షతనను 20-4-51 న జరిగెను శ్రీ వి వి గిరిగారు ప్రారంభోత్సవము జరిపిరి

సినిమా

వెల్లింగ్టన్	'బాబుల్'	(హిందీ)
అశోక్	'దస్తాన్'	,,
బ్రాడ్వే	'కాలేబాదల్'	,,
కానిన్	'శోలక్'	,,
కపాలి	'నిసాన్'	,,
స్టార్	'అఫ్‌సానా'	,,
సెలెక్టు	'పాయిర్'	,,
రాజకుమారి	'కాలేబాదల్'	,,
మహారాణి	'పజ్‌నమ్'	,,
సన్	'లక్ష్మమ్మకథ'	(తెలుగు)
జనతా (ప్లాజా వరం)	'సంసారం'	,,
గెయిటీ క్రాక్	'మాయమాలై'	(తమిళం)
శ్రీకృష్ణ పారగన్ లక్ష్మి తిరుమగళ్ చిత్రా ప్రభాత్	'నిరపరాధి'	,,
	'సౌదామిని'	,,
సరస్వతి	'మర్మయోగి'	,,
కినిమా సెంట్రల్	'మోహిని'	,,
Minerva	'The Yellow Cab man'	
New Globe	The Fireball	
NewElphinstone	Secrets of Life	
Midland	Kim	
Roxy,	'The Wistful Widow of Wagon Gap	
Sagar:	'Super man'	

'గోలీబంజర్ల అంధకారం విచ్ఛిన్నంకావటానికి ఒక చిన్ని దీపకళికను ప్రసాదించండి మంగోల్ నాయకులు తమ వాంఛితాలను కత్తిబట్టి సాధించి వశం చేసుకోవటమేతప్ప యాచించటం ఎన్నడూ ఎరగరు? మాలో ప్రథమ యాచకుణ్ణి నేనే అంజలిఘటించి యాచించుతున్నాను గోలీకి విజ్ఞానభిక్ష పెట్టించండి!

గయుఃశ్రీ పెద్ద నిట్టూర్పు విడిచారు—

'అసంధివం, నాయనా!—విజ్ఞానపృథాంధకారాలగా చిరంజీవి అబికాను గోలీకి ప్రసాదించాలనే ఆ అశేషాన్నీ యేనాడో భగ్నమైపోయినై— ఆ విషయంలో నా పరాజయాన్ని నేను అంగీకరించుతున్నాను' గయుఃశ్రీ కనుకొలకులవంట రెండు అశ్రుకణాలు రాలినై

'పూజ్యపాదులు తమరు సంకల్పించితే దానికి అడ్డేవిటి?—చీనా సామ్రాజ్య చక్రవర్తి కిరీటం మీపాదాల ముందు అవతపై వుంది—ఈ ప్రపంచంలో మీకు అసాధ్యమేవిటి?'

'ఈ విషయాలన్నీ నీకింకా బాగా తెలియవు నాయనా ఇలారా!—' టేమూజిన్ను వేలుపుచ్చుకొని, ఆ గదిలోనుంచి పక్కనున్న వరండాలోకి తీసుకువెళ్లారు—దిసవమున్న లోటలోనుంచి పూలవాసనలు వరండాలోకి వ్యాపించుతున్నయ్

'బాబుల్' హిందీ చిత్రంలో మువవర్ సుల్తానా

బాబుల్

ప్రస్తుతం మద్రాసు వెల్లింగ్టన్ టాకీసులో ప్రదర్శింపబడుచున్న 'బాబుల్' హిందీ చిత్రం చక్కని సాంఘిక చిత్రము అమాయకురాలైన ఒకపల్లె పడుచు ఒక యువకుని ప్రేమించి అతిని కోరకు తన జీవితాన్ని ధారపొయ్యటం- యీ చిత్రం యొక్క ఇతివృత్తం పల్లెపడుచుగా నర్గీస్ సామర్థ్యంతో నటించినది దిలీప్‌కుమార్, మునవార్ సుల్తానాలు తమ పాత్రలను బాగుగా పోషించిరి చిత్రంలో మంచి సంగీతం ఉన్నది.

రాజుగారి చిన్న భార్య

అజంతా పిక్చర్సువారు 'రాజుగారి చిన్న భార్య' అనే జానపద చిత్రమును నిర్మించుతున్నారు ఇందులో నాగేశ్వరరావు, ఎస్ వరలక్ష్మి, సి ఎస్ ఆర్ పి సులోచన, రొద్దం సూనుమంతరావు ముఖ్యపాత్రలను నిర్వహిస్తున్నారు రాజేశ్వరరావు సంగీత సమకూర్చుతున్నారు చిత్రం దాదాపు నాలుగవ వంతు పూర్తి అయినది దీనికి వి. ఎస్ రావు దర్శకులు

తిరుపతి వేంకటేశ్వర ఫిలింస్ వారి

సౌదామిని

అద్భుతమయిన విజయమునకు ముస్తాబవుచున్నది...

గుజ్జనగూళ్లు

మేకాయి కొడుకు

శ్రీ రాఘవేందర్

అనగా అనగా ఒక అడవిలో ఒక పెద్దపొద వుంది ఆ పొదలో ఒక మేక వుంది దాని కొడుకు ఒక చిన్న మేకపోతు ఒకనాడు మేకకు తీవ్రమైన జబ్బుచేసి చనిపోయింది చచ్చిపోయే సమయంలో తన మద్దులకొడుకు మేకపోతును పిలిచి ఇలాఅంది

'నాయనా నువ్వు పెద్ద పులుల బారినుండి ప్రాణాన్ని అతి తెలివితో కాపాడుకొని మన వంశాన్ని వృద్ధి చేయాలి' సుమా!

మేకపోతు అలాగేనని తల్లి ఎదుట వప్పుకుంది. వప్పుకోవటమే గాకుండా 'మన వంశాన్ని వృద్ధిచేసే బాధ్యత నాది' అని ప్రతిజ్ఞ చేసింది తల్లికి దహన సంస్కారములన్నీ జరిపి వేసింది ఇక ప్రతిరోజూ ఆ పొదకు దగ్గరలోవున్న పచ్చిక మేస్తూ, సమీపములో వున్న కొలనులోని నీరుత్రాగుతూ మేకపోతు హాయిగా కాలం గడప సాగింది

ఇలా వుండగా ఒకనాడు ఒక పెద్ద పులి దారిని పోతూ మేకపోతు, మేత మేస్తూండటం చూచి ఎలాగైనా దీనిని ఫలహారం చేయాలనుకుంది మేకపోతు అది గ్రహించి పొదలోదూరి కిక్కురుమనకుండాకూర్చుంది వెంటనే పెద్దపులి పొదదగ్గరికెళ్ళి "ఎవరోయ్ లోపల! ఎవరైనాసరే ఇలా బైటికిరావాలి" అంది

మేకపోతుకి ఎక్కడలేని భయమేసింది ఎలాగా ఈ పెద్దపులిబారినుండి ప్రాణరక్షించుకోవటం అని తహ తహ లాడింది చిట్టచివరికి దానికో వుపాయంతట్టింది వెంటనే ధైర్యంచేసి పెద్దపులితో ఇలాఅంది

'ఎవడవురానువ్వు? ఇప్పుడే ఒక పులి వస్తే దానినిఫలహారంచేశాను ఇంతలోమళ్ళీ నీవొచ్చావ్ ఇంకాకొంచెం ముందువచ్చి వుంటే నువ్వు గూడా అయిపోయేవాడివి ఇంతకీ నీ అదృష్టంబాగుందిలే'

'పెద్దపులి యేమిటిరాబాబూ! పిట్టకొంచం కాతఖుమన్నట్లు యీ వెధవ మేకపిల్ల తెగ పేలిపోతోంది అని ఆశ్చర్యపడింది వెంటనే శాపంతో "ఓరి మేకముండాకొడకా! ఎవడనుకున్నావు నువ్వు? జాగ్రత నీడొక్క చీల్చి డోలుకడతాను" అంది

మళ్ళీ మేకపోతు ఎలాగా మంత్రంపారగేదని విచారించింది మళ్ళీధైర్యంచేసి యీ విధంగా అంది

'నే నెవడనుకొన్నావురా పులిముండా పెద్దపులి అందుకు వప్పుకుంది ఇక నేం పులి, నక్కబావలిద్దరు మేకపోతువుండే పొద దగ్గరకు బయలుదేరారు పొదలోవున్న మేకపోతు వీళ్ళిద్దర్ని చూసి 'అమ్మ బాబోయ్? ఈ మాటు జిత్తులమారినక్క వస్తూవుంది ఇక నాప్రాణాలుదక్కవ్' అని భయపడింది ఎలాగా ఈసారి తప్పుకోవటం అని వుపాయాలాలోచించింది చివరికి దానికో మంచివుపాయం తట్టింది

నక్క, పులి పొదదగ్గరకురాగానే మేకపోతు నక్కతో ఇలా అంది

'ఒహో నక్కబావా! పెద్దపులిని పట్టుకురమ్మని పంపించి ఝూము సేపయిందిగదా! ఇప్పటిదాకా ఎక్కడ పెత్తనాలు చేస్తున్నావ్? అయితే పెద్దపులిని మెడకు త్రాడుగట్టి పరివారంతో ఊరేగించుకుంటే చుట్టం మాదిరిగా వెంటబెట్టుకొని తీసుకొస్తున్నావేమిటోయ్! పరివారాన్ని ఎక్కడకు పంపించావ్? చెప్పేదొకటి చేసేదొకటి నీకసైనా బుద్ధి వుందా లేదా!

ఇకచూసుకోండి 'పెద్దపులి అమ్మో! ఈనక్క నన్ను మోసంచేసి దీని దగ్గరకు తీసుకొచ్చింది ఇది మేకపోతు సేవకుడు' అనుకొని అక్కడనుంచి ఒకటే పరుగు పెట్టింది

అది పరుగెత్తటం నక్కచూచి "పెద్దపులి బావా నీకేమి భయంలేదు ఈమేకపోతువన్నీ పట్టి బడాయి మాటలు అని తేకవేసింది కాని అది పులి విన్పించుకుంటేగా! నక్క అలా కొయ్యబారి నిలబడి పోయింది

అప్పుడు మేకపోతు నక్కకు ఎలాగైనా ప్రాయశ్చిత్తం చేయాలనుకుంది వెంటనే బయటికొచ్చి కొమ్ములతో నక్కబావగారిని ఒక్కటే పోటు బలంకొద్దీ పొడిసింది ఆ పోటుకి బక్కపలుచని నక్కబావగారు నాలుగు గజాలదూరం తూలుకుంటూ పోయి పడ్డాడు ఇక అక్కడవుంటే ఈ మాటు ప్రాణమే పోతుందని నక్కబావ కాలికి బుద్ధి చెప్పాడు

మేకపోతు తను పన్నిన వుపాయాలన్నీ అనుకూలముగా జరిగి ప్రాణాలు దక్కించుకుని ఎంతో సంతోషించింది

కొడకా! మేకాయి కొడుకుని, మేలిమి రాజుని, మూరెడుగడ్డం, బారెడు కొమ్ము, ఇదివరకు ఏడు పెద్దపులుల్ని చంపాను మళ్ళీ ఎనిమిదో దానివినీ కొచ్చావ్'

మేకపోతు ఇంకా ఏదో అనబోతోంది పెద్దపులికి ఈమాటు నిజంగా ఎంతో భయమేసింది వెంటనే వచ్చినదారినబడి రొప్పుకుంటూ పరుగెత్తటం మొదలెట్టింది మేకపోతు తను పజీవిగా వున్నందుకు ఎంతో సంతోషించింది

పెద్దపులికి పరుగెత్తగా పరుగెత్తగా ఒక నక్క ఎదురై అసలు సంగతేమిటో తెలుసుకోవాలని నిలవేసింది అప్పుడు పులి "అమ్మో నన్ను పోని య్యి నీకు పుణ్యముంటుంది" అంది నక్కబావ ఆశ్చర్యంతో "అసలు సంగతేమిటి పెద్దపులిబావా?" అని ప్రశ్నించింది అప్పుడు పెద్దపులి గజగజ వణకుచు ఇలా చెప్పింది

'ఏమి చెప్పమంటావోయ్! ఇప్పటికి రెండురోజుల్నుంచి ఏమీ ఆహారం దొరుకక మలమలమాడి చస్తున్నా ఏమైనా ఆహారం దొరుకుతుందేమోనని అటువలితే ఎవడో మేకాయి కొడుకట వాడి దుంపతెగ త్రేలలేదు! వాడు ఇదివరకు ఏడు పెద్దపులుల్ని చంపాడట వాడు ఇప్పుడే కడుపునిండా ఆహారంతిని వుండటంచేత నా ప్రాణాలు దక్కాయ్ లేకుంటే నేడుగూడా చచ్చేవాడినే'

ఇదంతా విన్న నక్కనవ్వి ఇలా అంది

'బావా ఆ మేకపిల్లకు జడిసి పరుగెత్తటమేమిటి, నీకేం భయంలేదు ఈ మాటు ఇద్దరంకలసి వెళ్లి దాని పరాక్రమ మేమిటో పరీక్షచేద్దాం బావెంట ఇప్పుడే బయలుదేరు దాని మాంసం నాకేమీవద్దులే మెత్తటి మాంసమంతానీవేతిని మిగిలినవెముకలు నా మొఖాన పారేస్తే చాలు ఈమాటు దానిడొక్కచీల్చి తేయాల్సిందే అంది

పెద్దపులి నక్కబావలిద్దరు మేకపోతువుండే పొద దగ్గరకు బయలుదేరారు పొదలోవున్న మేకపోతు వీళ్ళిద్దర్ని చూసి 'అమ్మ బాబోయ్? ఈ మాటు జిత్తులమారినక్క వస్తూవుంది ఇక నాప్రాణాలుదక్కవ్' అని భయపడింది ఎలాగా ఈసారి తప్పుకోవటం అని వుపాయాలాలోచించింది చివరికి దానికో మంచివుపాయం తట్టింది

నక్క, పులి పొదదగ్గరకురాగానే మేకపోతు నక్కతో ఇలా అంది

'ఒహో నక్కబావా! పెద్దపులిని పట్టుకురమ్మని పంపించి ఝూము సేపయిందిగదా! ఇప్పటిదాకా ఎక్కడ పెత్తనాలు చేస్తున్నావ్? అయితే పెద్దపులిని మెడకు త్రాడుగట్టి పరివారంతో ఊరేగించుకుంటే చుట్టం మాదిరిగా వెంటబెట్టుకొని తీసుకొస్తున్నావేమిటోయ్! పరివారాన్ని ఎక్కడకు పంపించావ్? చెప్పేదొకటి చేసేదొకటి నీకసైనా బుద్ధి వుందా లేదా!

ఇకచూసుకోండి 'ప

నూతన పరిమళము

మీ అభిమాన పాత్రమైన మెనుకటి కాంతి. యిపుడు మూతన పరిమళంతో వస్తున్నది దానివల్ల పర్యాయము మనకోళ్లకు మనగా మీ తోటిగాను వుండును.



కొత్తలేబిలు

కాంతి. కొత్తలేబిలతో వస్తుంది వచ్చి. అందువల్ల పాతవాటి రకము మేర్పరి పరిమళము నిలిచి యుండును.

మీ మెనుకటి
అభిమానపు సబ్బు
కాంతిటాయిలెట్ సోప్
"స్వస్తిక్" వారిచే వారి సోప్ ఫ్యాక్టరీలో తయారుచేయబడినది. ఏషియా అంతటిలోను ఇది యొక్కటే ఫ్యాక్టరీ.

స్వస్తిక్ వరుసల్లో
క్రిందివి కూడ కలవు
మయ బ్యూటీ సోప్
777 వాషింగ్ సోప్
స్వస్తిక్ వాసన అమృతము
గోవారిక బ్రాండ్ పవర్సోప్

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్
బొంబాయి.

సేల్సు డిపోలు

బెంగుళూరు సిటీ	మదరాసు.	కోవాంగిరి
అర్కాట్ శ్రీనివాసాచారిరోడ్డు 14, స్ట్రింగర్సు వీధి, బ్రాడ్వే		మండిపేట
మధురై.	విశాఖపట్టణం.	కొచ్చిన్.
నం 13, సార్తుచిత్రి స్ట్రీట్	20/125, థాంప్సన్ వీధి,	కల్వెట్టి రోడ్డు
హైద్రాబాద్ (దక్కన్).		మెంగళూరు.

నం 2, బ్లాక్ 4, పాత హెచ్ ఉస్మాని సుల్తాన్ బజార్ 20/165, నిజామ్ కాలయ్య రోడ్డు

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
(స్థాపనము 1911 డిశంబరు)
హెడ్ ఆఫీసు మహాత్మాగాంధి రోడ్డు, ఫోర్టు, బొంబాయి 1.

అనుమతిపొందిన మూలధనము	రు 6 30 00 000	చెల్లింపబడ్డ మూలధనము	రు 3 14 54 250
జారీచేసిన మూలధనము	రు 5 77 50 000	నిలవలు కడిపెట్ట నిధులు	రు 3,97,02 992
తగ్గదేసిన మూలధనము	రు 5,76,66,125	31-12-50 నాటికి లిపిపాట్టు	రు 1,27 04,42 809

ఇండియాలోను, పాకిస్థానులోను బ్రాంచీలు, ఏజన్సీలు ఉన్నవి.
మానేజింగ్ డైరెక్టరు: శ్రీ హెచ్. వి. కామత్ బి. ఎ.
డైరెక్టరు: దీనాథ్ జి. రోహన్ చోక్సీ బాబూజీ డి. లాం రరంజీ మురార్జీ ఎంజీ, హోర్మస్జీ ఎన్ కమ్మినరేజ్ మూరజీ హార్మస్జీ బాబా మన్ మోహనదాస్ మురళదాస్ అమర్సీ, మణికలాల్ ప్రేంచంద్, కర్సెట్జీ పి. పాండియా
లండన్ ఏజెంట్లు:— మెసర్సు బార్క్లేస్ బ్యాంకు లిమిటెడ్, నిజాంకు బ్యాంకు లిమిటెడ్, ఈ చీక్ సేవర్ బ్యాంక్ అండ్ ది ఏజీ అప్ న్యూయార్కు.
న్యూయార్కు ఏజెంటు:—ది గ్యారంటీ ట్రస్టు అప్ న్యూయార్క్. మరియు ది చీక్ సేవర్ బ్యాంకు అప్ ది ఏజీ అప్ న్యూయార్కు.
అప్పిరికపులకు బ్యాంకింగు వ్యాపారం నిర్వహింపబడును. వివరములు దరఖాస్తుమీద తెలిపితే పంపబడును. దక్షిణ ఇండియాలో బ్రాంచీలు.
అదోని అలప్పె అల్లెయి. అంబాసముద్రం బెంగుళూరు బల్లారి బెజవాడ భీమవరం. కోయంబోడు. కన్నుమూరు. చిదంబరం చెన్నపట్టణం(మద్రాసు). కాకినాడ కొచ్చిన్ కోయంబతూరు. కుంభకోణం. కడప. కోకనాడ (బ్రాంచి ఆఫీసు). కిందిగల్ ఏలూరు. ఎర్నాకులం ఈరోడ్. గుంటూరు గుంటూరు కడూర్ కొలంబో కొయిలాండి కోజికోడ్ కుంటకోణం కర్నూలు. మధురై. మంగళూరు. మొంటిరోడ్ (మద్రాసు). నడ్సాల్. పొల్లాచ్చి పనరోడ. క్విలాన్ రాజమండ్రి. రామనాథపురం (రామనాడ్ జిల్లా). సేలం పాలూరు. తాడేపల్లిగూడెం. తిరుపత్తూరు. తిరువన్నామలై. తిరువారూర్ తిరువిరాప్పట్టి తిరువేంద్రం త్రిచూర్ ట్యుటికోరిన్ ఉదుమలపేట. వెల్లూరు. విజయనగరం సుల్తాన్ బజార్ బెంగుళూరు కాలోనీ మెంటు
బ్యాంకింగుకు సంబంధించిన అన్ని విధములైన సౌకర్యములు చేయబడును.

మూలవ్యాధి అర్సహారి
బిళ్లలు, తైలము, నెత్తురు పడుట, మంట, బాధ తగ్గింది ప్రేగులను విరేచనములను క్రమపరచును.
ప్రతి చోట దొరకును.
ఏజంట్లు:
ప్రింకోలి మెడ్,
తంబుచెట్టివీధి, — జి టి మద్రాసు.

విజయకమ్మర్షియల్ బ్యాంక్ లి.
హెడ్ ఆఫీసు — విజయవాడ
బ్రాంచీలు - విజయవాడ, గవర్నరుపేట (విజయవాడ) నూజివీడు, మంగళగిరి ఏలూరు, కొవ్వూరు, తణుకు, తెనాలి
సీ జి ను డి పా జి ట్లు
3 మాసములనుంచి 3 మాసములవరకు సీజనుడిపాజిట్లు రు 100/-లు లగాయతు అంగీకరింపబడును సంవత్సరమునకు రు 100 కి రు 4-0-0 చొ॥ వడ్డీ యివ్వబడును. సదరు డిపాజిట్లు ది 31-10-1951 తారీఖు దాటకుండా వుండవలెను.
రు 10,000/-లకు అంతకు పై మొత్తములకు ప్రత్యేకవడ్డీ రేట్లు యివ్వబడును
మ. సూర్యనారాయణ,
మేనేజింగ్ డైరెక్టర్.

కీటలు, గాయములు చర్మ వ్యాధులకు
క్యుటికూరా కావాలి
ప్రేమగా వుండడంకోసం ప్రతిచర్మ వ్యాధికి క్యుటికూరా అయింటుమెంటు వాడండి. దాని కమనీయపరిచే తీపనివారక స్వర్గ, మంటను తగ్గిస్తూ, ఇరి మరుగు గుర్తు పరచును



క్యుటికూరా అయింటుమెంటు
CUTICURA OINTMENT

ప్రపంచరాజకీయాల మొండిబాణీ

మార్గాంతరం లేదనుకోటం
మానవ ప్రతిభను అశంకించటం

— అరుణ —

స్వాతంత్ర్య వాంఛ కలవారు, పౌనిస్టు నియంతృత్వాన్ని కానివ్వండి కమ్యూనిస్టు నియంతృత్వాన్నే కానివ్వండి యేరకం నిరంకుశత్వాన్నయినా ప్రతిఘటించి తీరవలసిందే. కాని పార్లమెంటరీ విధానంలో వ్యాపించిన అవినీతి ఏతరహా దృష్టాన్తి అవకతవకలు, బలాన్ని, భద్రతనూ తేజాన్ని పోగొట్టుతానని వాగ్దానాలు చేస్తున్న మరొక విధానం కనుపించు తున్నప్పుడు దాని ప్రభావం ప్రజలమీద యెలా వుంటుందో ఊహించ తేరపోతే, మనం అపజయాన్ని నెత్తికెత్తుకోవలసే వస్తుంది చరిత్రను అవగతం చేసుకుంటే, పార్లమెంటరీ విధానమేది, నిరంకుశాధికారానికీ, నియంతృత్వానికీ కేవలం మనుగుగా తయారై కూర్చున్నదనే విషయం మనకు తేలికగా అర్థమౌతుంది

అయినా, ప్రజా నియంతృత్వపు నిరంకుశత్వంలో కంటే, పార్లమెంటరీ విధానంలో నేయే కాస్తో కూస్తో స్వాతంత్ర్యం లభించు తుందని మనం ఆశపడితే మనవారి మూర్ఖడింక క్రింద తయారవుతుంది. భయంకరమైన మిత్రపక్షాలతో కూడి వున్న ఈ అర్థిక విధానాల ఒడిదుడుకు వాతావరణంలోనూ, అవగాహన మూఢ విశ్వాసాల బలంతో నిరంతరం దాడి చేస్తూ వుంటే మరొక విధానం వేధించుతున్నప్పుడూ, మనలో వున్న ఈ స్వల్పమైన ఆశాకళ అరిపోకుండా ఎంతసేపు నిలిచి వుంటుంది పెట్టుబడి దారీ విధానం ప్రజానీకానికి అర్థిక రక్షణను చేకూర్చ లేదనేది నిష్పక్షంగా తేలిపోయింది. అందుచేత, దాని లోని నిజం లేక పోయినా కమ్యూనిస్టు వాగ్దానాల ప్రభావం ప్రజలతికాయలకు తీవ్రంగా పట్టుకుంటుందనటంలో ఎలాటి సందేహమూ లేదు ప్రజానీకానికి విరక్తిగిగ్లెత్తించి గణాంపూరిస్తుంది. దాంతో యథాతథపు పరిస్థితి అనేదానికి ప్రమాదం సంప్రాప్తించుతుంది, అలాంటి ప్రమాదాన్ని అరికట్టేప్రయత్నాలలో పార్లమెంటరీవిధానంలో వుంటే యీ ఆశాకిరణం కూడా తుడిచిపెట్టుకుపోతుంది. ప్రజాస్వామిక రక్షణ అర్థేశరుతో నిరంకుశత్వింజాట్టుల విరబోసుకుని గంగవెర్రులాడుతుంది ఇలా ఆలోచిస్తే యీ రెండువిధానాలలో మనం దేన్ని శిరసావహించినా ఏదోరకంనిరంకుశత్వాన్ని తలగట్టుకున్నవాళ్ళ మవుతాం

అసలు కమ్యూనిజానికి యింతప్రోత్సాహమెలాలభించింది? పెట్టుబడిదారీ విధానపు భూకంపాలవల్ల సంఘంలో ఏర్పడ్డభయంకరమైన మిత్రవల్లలాలు ప్రసుమకారణం, అనేక అవినీతిపతనాలకు దారితీయటానికి పాపకాశమున్న ఆసమగ్రమైన పార్లమెంటరీవిధానం రెండవది, వీటితో కమ్యూనిజంవ్యాపించడానికి రాజబాటయేర్పడ్డది.

అయినా, లోగడవున్న సాంఘికవ్యవస్థ మానవవిజ్ఞానానికి యెలా పరమావధికాదో అలాగే కమ్యూనిజం కూడా మానవవిజ్ఞానాన్ని కంతకూ పరమావధిఅనటానికి వీల్లేదు స్వాతంత్ర్యమూ, సాంఘికన్యాయమూ అనేవి పరమాదర్శాలుగా మనకు కనుపించుతున్నంతవరకూ మన తాత్వికాన్వేషణఇంకా ఉద్భవత్తైన జలుసుబాటలను దోళితమానం చేయ్యవచ్చు

సాంఘిక న్యాయమనేది, జిజ్ఞాసువులందరికీ రాజబాటగా కనుపించుకూ వేవుంది, మానవత్వదృష్ట్యా వ్యక్తిగత స్వాతంత్ర్యానికంటే ప్రాధాన్యతను కూడా మనవ గర్తించుతూనే వున్నాం ఉపజ్ఞావాద దృష్ట్యా క్రమబద్ధమైన పురోగమనం రాజాలని కోరుతున్నాం. కాగా యిప్పుడు మనం చేయవలసిన పని యేమిటంటే, ఈ మూడు అదర్శాలనూ సమన్వయ పరచుకుని, ఒక అధినూతనమైన తాత్విక విధానాన్ని సృజించుకోవాలి దాన్లో, పెట్టుబడిదారీ విధానంలో వుంటే అర్థికమైన యెగుడుదిగుళ్లు లేకుండా ఎంతరించుకోవాలి పార్లమెంటరీ విధానంలోలాగా, అవినీతి వ్యాపించటానికి పాపకాశం లేని సమగ్రమైన రాజకీయ వ్యవస్థను నిర్మించుకోవాలి, అటువైపున కమ్యూనిజంలో వుంటే దౌర్జన్య నిరంకుశత్వాలకు తావు లేకుండా చూచుకోవాలి.

ప్రపంచంలోవుంటే అనేకమందిమహామహులైన జిజ్ఞాసువులు ఈనూతన మార్గాన్ని అన్వేషించే కార్యంలో తీవ్రంగా నిమగ్నులై వున్నారు తగిన కాలవ్యవధి లభించితే, వారి పరిశోధనలు ఫలించటమూ, వారి ప్రభావంవల్ల, ప్రపంచంలో యిప్పుడు చెలరేగివున్న అయోమయాలన్నీ పటాపంచలు కావటమూ జరుగవచ్చు కాని, యీలోగా యుద్ధప్రమాదమేదైనా తటస్థించితే మాత్రం, అలాంటి ఆశలన్నీ ఒకసారి భగ్నమై ఊరుకుంటే ఉభయపక్షాలలో యే ఒక్కరు తమ విధానాన్ని బలవంతాన యితరుల నెత్తిమీద వేసి రుద్దటానికి ప్రయత్నించినా యుద్ధ ప్రమాదం అని వార్య మౌతుంది అందుచేత యిప్పుడు మనం, 'యుద్ధమా' శాంతియా? అనేవిషయాన్ని ముందు నిర్ణయించుకోవలసి వుంటుంది ఏ నిమిషానైనా అగ్నిజ్వాలలు చెలరేగటానికి సిద్ధంగా వున్న యీవిషవాతావరణంలో, మానవజాతి జీవించి వుండాలనే అభిలాష వున్నా, మానవ సాగరికత నిలచి వుండాలనే అభిలాష వున్నా, సహృదయులైన వారంతా, శాంతినే వాంఛించి తీరవలసి వుంటుంది యుద్ధమే తటస్థించితే వాటి రక్షణఅనేది అసంభవకార్యమై ఊరుకుంటుంది ఇందుచేత, కమ్యూనిజం కంటే పార్లమెంటరీ విధానం స్థవనీయమనే వాదంతో, యిదుగో మేకంటే అదుగో పులి అని ముందుగా నే యుద్ధరంగానికి దూకాలని చెప్పేవారి పలహా చాలా లేపబలైంతకాక ప్రమాదకరమైందికూడా.

యుద్ధం తటస్థించితేకాని, తేలికగా యేవక్షానికీ విజయమనేది చేకూరదనేది నిర్వివాదాంశం. ఎంతో సర్వనాశనం జరిగితేనే గాని దాని పర్యవసానం యెలా వుంటుందో మనమేమీ చెప్పలేము కుప్పకూలి కొరియా యుద్ధం రుజువుపడు మనకు ఒక చక్కని గుణపాఠంగా వుంది. యుద్ధం ప్రారంభమై యెంతోకాలమైంది. రష్యాపన్న అంగబలంలో మహాప్రపంచమంతకూడా అక్కడి యుద్ధరంగంలో పాల్గొనటం లేదు కాని అమెరికా యుద్ధ యంత్రం అక్కడ యెంత తంటాలుపడ్డా ఆ యుద్ధం ఏ పర్యవసానానికీ వచ్చే సూచనకాశం చూపుమేర మూరంలో యెక్కడా కనపడించదు.

ఈ అబోతుల పోరాటంలో అక్కడి ప్రజల స్థితిగతులు ఎలా వున్నాయో ఊహించగల బుద్ధిమంతుడెవడేనా వుంటే, అలాంటి వాడు యుద్ధం రావాలని వాంఛించడు. అసలు అక్కడ కొరియాలో ఆ యుద్ధం ఎందుకు? యెవరి నుద్దరించటానికి జరుగుతోన్నట్టు?

యుద్ధం కూడదనే ప్రతివారినీ, ఉభయ పక్షాలవారూ, అపజయాన్ని అంగీకరించే విరాశావాదులుక్రింద జేయుకట్టి గేలిగొట్టి అల్లరి చేస్తున్నారు.

నిజంగా యుద్ధం తటస్థించితే ఏమి జరుగుతుంది పశ్చిమ రాజ్యాల యుద్ధతంత్రజ్ఞులు యెదటివారి బలాబలాలను అంచనా వెయ్యటంలో అసమర్థులైతే తప్ప, రష్యా, మొదటి ఊపులో, యూరపును ఈ ప్రక్కనుంచి ఆ ప్రక్కకు ఆక్రమించి వేస్తుందనే విషయాన్ని కాదనలేరు. మొదట రష్యా యూరపును ఆక్రమించటం జరిగినా, పారిశ్రామికంగా చాలా బలపడివున్న దేశం కావటంచేత అనంతరమైనా, అమెరికా తేలికగా, యూరపును రష్యా చేతుల్లోనుంచి విముక్తం చెయ్యగలదు అని కొందరు వాదించుతున్నారు ఆక్రమిత విమానస్థావరాలను పెట్టుకుని యూరపుసర్వత్రా బాంబులు వేస్తూ దాంతోకాలం పోరాడితే యీవిముక్తి చెయ్యటమనేది సాధ్యమౌతుంది అస్థితిలో అసలాబాంబులు వేయడమనేది యెవ్వరిమీదకో ఉభయపక్షాల విషవాయు ప్రయోగాలకూ అటం హైడ్రోజన్ బాంబుల ప్రయోగాలకు దిగితే మానవజాతి అసలు ఈ భూగోళం మీద యింకా నిలచి వుంటుందా? సర్వనాశన కరమైన తుదిఫలితపు దృశ్యాన్ని ఊహించగలిగిన వాడు యుద్ధం కూడదని అంటే, ఆ అభిప్రాయాన్ని తేలికగా, పరాజయవాదం క్రింద కొట్టివేయటానికి వూనుకోవటం అవివేక మౌతున్నది నిజానికి, మానవ విజ్ఞానం యింతటితో ఇలా స్తంభించి పోతుందనీ, పరస్పరం ఒకదానితో ఒకటే సమన్వయ సాధకాశం లేకుండా కరుడుగట్టి కూర్చున్న ఈరెండు సాంఘిక విధానాలూ మివహో, మరోమార్గాంతరం లేదని మొండికేసినటం. అదే పరాజయవాద మవుతుంది. మానవజాతి ప్రతిభా సంపన్నతనే ఆశంకించట మౌతుంది

ఈవిషయాన్ని గమనించే పశ్చిమరాజ్యాలం విజ్ఞానవంతులలో ప్రముఖులైన వారంతా యేవిధంగానైనా యుద్ధం రాకుండా అరికట్టి తీరాలని తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నారు.

రష్యా తనంతతానుగా యుద్ధాలకు దిగి యితర దేశాలను ఆక్రమణ చేస్తుందనే పరిస్థితులను అర్థంచేసుకోలేని వెర్రిభయం. పెట్టుబడి దారీ విధానం దానంతటికదే కూలిపోతుందని కమ్యూనిస్టుల పరమ విశ్వాసం (అది మూఢ విశ్వాసమే కావచ్చుకాని) ఆఅభిప్రాయంలో వాళ్ళకు సంపూర్ణమైన విశ్వాసం వుంది అందుచేత, దానంతటికదే తమపెత్తనమీదికి వస్తే తప్ప, వాళ్ళు యుద్ధానికిదిగి చేతులు కాల్చుకోవటానికి ప్రయత్నించుతారనటం కమ్యూనిస్టు మూలసూత్రాలనే విస్మరించటం. అలాంటి యుద్ధభయం ఒకవేళ పెత్తనవిరుచుకు పడుతుందేమోనన్న భయంతోనే వాళ్లు, విస్తృతాధికారిని ఆయుధసన్నద్ధు లవుతున్నారు అయితే యూరప్ రాజ్యాలను వాటికే యిష్టమున్నా లేకపోయినా ఆయుధాలతో నింపితే, అప్పుడు, కమ్యూనిస్టులకు కూడా కంగారుపుట్టి శత్రువు బలహీనుడుగా వున్నప్పుడే తుడిచిపేయాలనే ముందుగానే యుద్ధరంగంలోకి దిగవచ్చు

ఇక కమ్యూనిస్టుల శాంతిప్రచారంసంగతి శాంతి పరిశీలించదాం ఈ ప్రచారమంతా వట్టి బూటకమనీ, కొందరు వాదించుతున్నారు, కాని అదిపూర్తిపాటు కమ్యూనిస్టులు నిజంగానే శాంతిని వాంఛించు తున్నారు వాళ్ళకుదానివల్ల చాలా లాభంవుంది ఈ అవకాశాన్ని ప్రత్యర్థులుసరిగా ఉపయోగించుకోవటానికి ప్రయత్నించకపోవటం వాళ్ళకి మరింతబలీయ మైన్యవ్యత్తమైన తమ ఆర్థికవిధానాలను సరిదేసుకుని తమయిల్లుతాము చక్కదిద్దుకోవటం పరాసరి కమ్యూనిస్టుల చేతుల్లోకి నడిచిపోవటమే అవుతుంది

ఆయాదేశాలలోఆర్థికసంక్షోభాలు బయలుదేరితే తేలికగా ఆయాదేశాల్లో కమ్యూనిజం వ్యాపించటానికి వీలౌతుంది అందుచేత కమ్యూనిస్టులు అంతర్జాతీయంగా శాంతిఅవకాశం కావాలనే వాంఛించుతారు ఇదంతా మూఢవిశ్వాసంగా యితరులకు తోచవచ్చుకాని అదివాళ్ళ పరమవిశ్వాసం

శాంతియేర్పడటం కమ్యూనిస్టులకు లాభదాయకంగనుక తానే స్వయంగా యుద్ధరంగానికి ఉరకాలనుకోవటం మరింతవెర్రితనం

శాంతివల్ల కలిగే విరామావకాశం తమకూ వుంటుంది దాన్ని తామూ తమయిల్లువక్క దిద్దుకుకోవటానికి యెందుకు ఉపయోగించుకోరాదు? తమవిదానంలో తమకునమ్మకం లేకపోవుట చేతనా?

వారఫలాలు

ఏప్రిలు 29 వ తేదీ మొదలు
మే 5 వ తేదీ వరకు

శ్రీ రావినూతల ఆంజనేయులు

గ్రహస్థితి

రవి - శుక్ర - బుధులు (మేషం). గురువు (మీనం) శుక్రుడు (వృషభం). శని (కన్య) రాహువు (కుంభం). చంద్రుడు (మకరం)-మీన-మేషాల్లో) 30 శుక్ర-మెష్యాన్ (వక్ర-పంచమం). శుక్రరాశి (కేంద్రం) 4 కుజ మెష్యాన్ 5 (పక్షావకం) కుజరాహు (త్రికోణదోషం)

మార్కెటు మార్పులు

30 శుక్ర మెష్యాన్ వక్రపంచమయోగం వాటా మార్కెట్టును విజ్ఞాగాయుంచుతుంది 1, 2, 3 ల్లో నిలకడ 4, 5 ల్లో మరల అభివృద్ధి పండి బంగారాల్లో హారమ్యంలోలో కొంత మందం అగపడుతుంది. నూనెలూ-నెయ్యీ-పప్పులు- నిలకడ మిర్చి-పసుపూ స్వల్ప మందం

మీ రాశిఫలం

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈ వారంలో 29 ప్రయాణానికి మూతివయత్నానికీ అనుకూలం. శుభపుణ్యకార్యాల్లో ప్రవేశంకలుగుతుంది పనివేళాల్లో తీవ్రమైన వాదోపవాదములు కలుగుతవి 30, 1 ల్లో వ్యాపారవృత్తుల్లో అనుకూలత ఎక్కువ. క్రమతప్పిమించిన ఫలితంకలుగుతుంది పరిస్థితులు లాభకరం 2, 3, 4 ల్లో ఖర్చులకు మితియుండదు ఇతరుల సహాయాన్ని అపేక్షించవలసిన పరిస్థితులు వృత్తి ఉద్యోగాల్లో కలుగుతవి రిటైర్డ్ సమాగమం వినోదం.

వృషభం (కృత్తిక 2, 3, 4 రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో 4 మధ్యాహ్నం తరువాత కుటుంబ సంఘర్షణలకు అనుకూలంగా యుంటవి బంధుమిత్రులతో కుటుంబ పుణ్యకార్యాల్లో పాల్గొంటారు. ఆరోగ్యాభివృద్ధి కలుగుతుంది 29 వృత్తి వుద్యోగాల్లో బద్ధకం ఎక్కువ 30, 1 ల్లో మిత్రులతో సంతోషం కలిగించెదరు. 2, 3 ల్లో వ్యాపారాదుల్లో పరిస్థితులు ప్రోత్సాహకరం లాభకరం వారాంతంలో రాజకీయాల్లో, కార్యక్షేత్రీ వ్యవహారాల్లో - ప్రతికూలతలవల్ల క్రమకలుగుతుంది

మిథునం (మృగశిర 3, 4 పాదాలు ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు).

ఈ వారంల్లో 1 సాయంత్రం వరకూ ఉద్యోగ నౌకరీల్లో అధికారివల్ల కొంత తొందర కలుగుతుంది కుటుంబంలో కొన్ని తొందరలు కలుగుతవి. 2, 3 ల్లో మిత్రుల సహాయంవల్ల విశ్రాంతీ, విరామం కలుగుతుంది. వ్యాపార స్పెక్యులేషన్లు లాభకరం గృహ ఆర్థికపరిస్థితులు సంతృప్తికరంగా యుంటవి వారాంతంలో ముఖ్య పరిస్థితులు పెట్టుబడులూ లాభకరం 3 కుభవార్త.

కర్కాటకం(పునర్వసు4, పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో ఓర్పుకలిగి విజయీయవాదిచిక్కులను మెల్ల మెల్లగా వదలించుకుంటారు 1, 2, 3, 4 ల్లో ఇతరుల వ్యవహారాల్లో సంబంధం కలిగిం మతోనిందులకు తమాపణలు కోరుకోవలసి యుంటుంది. ఆరోగ్యం కూడా తిన్నగాయుండదు సంఘ వ్యవహారాలకు దూరంగా యుండడం మంచిది. కీమాయ కలపెట్టి సాధించలేని దేమీయుండదు మనస్సునకు విశ్రాంతీ, హాయీ కలుగుతుంది.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

ఈ వారంలో కుటుంబ సంఘాల్లో సుఖానుభవం ఎక్కువగా యుంటుంది ఆర్థిక పరిస్థితులు గతవారంలోకన్నా మేలుగాయుంటవి. పోటీ చేయు వారు బ్యాంకు వ్యాపారంలో మీదే పైచేయి మంచిలాభాలు కలుగుతవి అయితే ఏపనిచేసినా ఇతరులను కలుపుకోవడంకాని లేక ఇతరుల సలహాప్రకారం పోవడంకాని వద్దు వారాంతంలో ఆరోగ్యం కొంత తగ్గుతుంది 29 పరిస్థితులకు 30, 1 ప్రయాణానికీ మూతివ యత్నానికీ మేలు

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో 1 సాయంత్రం వరకూ ఉద్యోగ నౌకరీల్లోని వారికి ఆర్థిక పద్దుబాట్లు కలుగవు. 2, 3 ల్లో చలామణి హెచ్చుతుంది మిత్రులకుకూడా సహాయంచేయకలుగుతారు 2, 3 పరిస్థితులకూ 3, 4 ప్రయాణానికీ అనుకూలం వ్యాపారాదుల్లో మంచి లాభాలు కలుగుతవి వారాంతంలో ఆరోగ్య భంగం, ఆశాభంగం మొత్తంమీద పరిస్థితులు గతవారంలోకన్నా మేలుగాయుంటవి

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో మీ పెట్టుబడులకూ రాబడికీ సంబంధంయుండదు చెప్పకోతగినవస్తువు జేనిలోనూ కనబడదు కాని అంచనాలలో వచ్చే అదా విసుగు కలిగిస్తుంది 1 సాయంత్రంవరకూ ఉద్యోగవృత్తులు క్రమతో మెల్లి మెల్లిగా సాగుతవి 2, 3 ల్లో కొంత క్రమ కలిగినా కార్యక్రమం ముగించకలుగుతారు మిత్రులూ సహాధ్యాయులతో కాలంచక్కగా గడుస్తుంది వారాంతం లో ప్రయాణానికి విఘ్నం కలుగుతుంది 3 కుభవార్త

వృశ్చికం (విశాఖ 4 వ పాదం, అనూరాధ జ్యేష్ఠ)

ఈ వారంలో మీ సంపాదనకేమీ లోటుండదు కాని చాలదు ఉద్యోగ నౌకరీల్లో మిత్రుల సహకారం కలుగుతుంది అందువల్ల అధికారి తొందరలు తప్పించు కుంటారు వ్యాపార స్పెక్యులేషన్లు తృప్తికరంగా యుండవు క్రమపడడమే కాకుండా నష్టం కూడా భరించవలసియుంటుంది స్త్రీలకు ఆరోగ్యం బాగాయుండదు వారాంతంలో పరిస్థితులు నూతన యత్నం కొంత లాభకరం

ధనుస్సు (మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 వ పాదం)

ఈ వారంలో 29, 30 ల్లో కుటుంబంలో భార్యా బిడ్డలకు ఆరోగ్యం పరిగాయుండదు వ్యాపారాదుల్లో డబ్బుకు కష్టాలు కలుగుతుంది ప్రయాణం పొగదు 1, 2 ల్లో వృత్తి ఉద్యమ పరిస్థితులు తృప్తికరంగా యుంటవి లాభకరమైన ప్రయాణం చేయకలుగుతారు పరిస్థితులు ముగించండి వారాంతంలో క్రమ యెక్కువ, ఫలితం యుండదు స్పెక్యులేషన్ మానుకోండి

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈ వారంలో 29 అప్రమత్తం కలుగుతారు విందువినోదాల్లో పాల్గొనడం కలుగుతుంది. ప్రయాణం సంతోషం కలిగించకలదు 30, 1 ల్లో కుటుంబంలో మనస్పర్థలు విసుగుకలిగే పరిస్థితులు ఏర్పడుతవి సంఘంలో ఇతరుల వ్యాఖ్యానాలకు లోనుకావలసి యుంటుంది 2, 3 ల్లో వ్యాపార స్పెక్యులేషన్లు, పరిస్కారాలూ, ప్రాతలూ, లాభకరం వారాంతంలో ఉద్దేశ్యతవల్ల క్రమ కలుగుతుంది విశ్రాంతి అవసరం

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

ఈ వారంలో 29 మీరు ఎంతజాగ్రత్తగా యున్నా ఏదోలోపంజరిగి యితరులవరిహాసానికి గురియౌతారు. 30, 1 ల్లో బంధువిశ్రాంతుల్లో, సభల్లో పాల్గొనడం కలుగుతుంది ప్రయాణం లాభకరం 2, 3 ల్లో మనస్సు అతిచంచలంగా యుంటుంది. ఎటుబోయినా తోచదు అప్రబంధువుల వద్దనుండి నిష్ఠూరంతో సూడిపవార్తలు వింటారు వారాంతంలోపరిస్థితులు లాభకరం. శుభవార్త

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో 29 పరిస్థితులు, ప్రయాణం లాభకారకాలవు 30, 1 ల్లో స్పెక్యులేషన్ లాభించదు పందాలు, పేకాటలకుదిగి వద్దు 2, 3 ల్లో ప్రయాణం లాభకరం. విద్యల వద్దనుండి శుభవార్తవింటారు విద్యార్థులు పంతోషంగా కాలంగడుపుతారు 4, 5 ల్లో వృథాఖర్చులు కలుగుతవి కండ్లుమంటగాతోంటవి అగ్నిభయమునకు వీలుంటుంది. 30 శుభవార్త

గ్రంథసమీక్ష

పార్వతీశం

రచయిత: మొక్కపాటి నరసింహశాస్త్రి గారు వెల రూ 1-4-0

తరువాత పుంభావాలు కూడ్యమైనా, లోకజ్ఞానము పుష్కలమైనా, జాగరికతా జాతకలు తేరపోయినా తమదుపుమార్గులకు పారిపోవు పరీక్షకై ఇంగ్లాండు ప్రయాణానికి పిలాపెట్టిన ఒక పెద్ద వెంగళప్ప కథ ఇది. నరసింహశాస్త్రిగారు ఈ పాత్రను బహు చక్కగా, బహుచమత్కారంగా చిత్రించి, ఆపాత్ర కాల కార్యతత్వం కల్పించినారు ప్రతి ఘట్టంలోనూ చక్కని పన్నినేలాలు కల్పించి, ఉచితమైన హాస్యంనర్వత్రా నుస్ఫురించి, ఒక గొప్ప హాస్య రసమగా దీన్ని తీర్చి దిద్దినారు కనుక నే ఇది పాఠక లోకాన్ని పాతకాలపు ఆహ్లాదమిచ్చగలిగి యుంటి. రెండవ భాగం కూడ త్వరలో కనక్తి పాఠకులు ఇంకా హర్షిలవ గలరనుకొంటాను.

మొక్కబడి

వాటికల సంప్రతి రచయిత: మొక్కపాటి నరసింహశాస్త్రిగారు, వెల 2 రూ లు

మొక్కబడి, అభ్యుదయం, పెద్దరుమయ్య, అసాధారణమూ కేళం, బారసత్వం, పాత్రిత్యం అనే ఇందలి ఆరు వాటికల్లోనూ నేటి సాంఘిక జీవితంలోని కొన్ని సంక్షిప్త దృశ్యాలూ, చిత్త తృప్తుగా రసవంతంగా చిత్రింపబడినవి. ఉబుసు పోకకే కాక ఊహలకుగూడ ఇందులో అవకాశ మివ్వబడింది. యథాపంథకంగా నరస హాస్యాన్ని కూడా మిళితం చేసినందువల్ల కథావస్తువులకు మరింత మెరుగువచ్చింది. ప్రదర్శనానికి ఇది ఎంతైనా తగిపున్నవి దేశంలో ఇటువంటివి తరుచు ప్రయోగిస్తూవుంటే ప్రజల్లో మానసిక వికాసం మిన్నందు కొంటుంది.

పై రెండు పుస్తకాలు దొరకుతోటు: మొక్కపాటివారు, అడ్మిరాల్టీ పాలెము, పైలాపూరు, మద్రాసు 4,

ఆంధ్ర ధ్వన్యాలోకము

న్యాయశిరోమణి కేదాల తిరువెంకటాచార్యులు ప్రకాశకులు, హైదరాబాదు ఆంధ్ర సాహిత్యపరిషత్తు, హైదరాబాదు (దక్కను, వెల 12-0-0

ధ్వన్యాలోకము సంస్కృతాలంకార గ్రంథాలలో ప్రామాణికమైన గ్రంథము. ఈ గ్రంథం ఇంతకు పూర్వం ఒకరిద్దరు తెలుగులోకి అనువదించిరి అయితే శ్రీ తిరువెంకటాచార్యులగారి అనువాదంలో ఒక విశేషత ఉన్నది ఏమ ధ్వన్యాలోక వ్యాఖ్యాతమైన ధ్వన్యాలోక లోచనంకూడా తెలుగులోకి అనువదించిరి తెలుగుచదువు అభిమానపుపూచార్యులు రచించిన సుప్రసిద్ధ వ్యాఖ్య సంస్కృతాలంకార శాస్త్రంలో అభినవగుప్తుని లోచనానికి ధ్వన్యాలోకానికి కన్నంత గ



బాబు స్వీట్స్

బాబు కన్ఫెక్షనరీ
26, ముత్తయ్య ముదలి వీధి,
చాకలిపేట, మద్రాసు.

ఉత్తర ప్రత్యుత్తరములు ఆంగ్లములోనే వుండవలెను
ఫోన్. 3922

మెఱక్కయానాం భూమి విక్రయ నోటీసు

గుంటూరుజిల్లా, నర్సరావుపేట గ్రామములో మ్యునిసిపాలిటీ అస్సెస్‌మెంటు నెం రు 1045, 1057 కలిగి, మాకు సంపూర్ణహక్కు భుక్తులు కలిగి యీ దిగువ నమోదుచేసిన భూమిని మేము విక్రయింపదలచితిమి గాన, వలయువారు, మా తరపున యీ దిగువ అడ్రెసుకు వ్రాసిగాని, స్వయముగావచ్చిగాని వివరములు తెలుసుకోవచ్చును ఇట్లు

1- కలపటపు సీతామహాలక్ష్మి, 2 పాలపర్తి అన్నపూర్ణమ్మ.

అడ్రెసు — కలపటపు పట్టాభిరామయ్యగారు
22/123, దోర్నకల్ మిషన్‌రోడ్డు నూర్యారావుపేట, విజయవాడ

Asst No	
1045	Ac 1—53 Cents
1057	5—0
Total	Ac 6—53 Cents

సదరన్ రైల్వేస్, మద్రాసు.

సదరన్ రైల్వేల మీద 1951-వ సం॥ జూన్ 1-వ తేదీనుండి 1952-వ సం॥ మార్చి 31-వ తేదీవరకు, పెద్దులవద్ద బొగ్గు కణికలు యేరుటకును, బూడిద యెత్తివేసి లోకోయార్డులను శుభ్రపరచుటకును, 24 గంటలలో ట్రాఫిక్ యార్డులలోను, ట్రాఫిక్ యార్డుల లోని వాటర్ కౌలం పిట్టులలోను, బొగ్గు కణికలను ఏరుటకును, టెండరు కోరబడుచున్నవి. ¾" అంతకు సైజుగల బొగ్గు కణికలన్నియు రైల్వేవారికి చెందును. ¾" సైజుకు తక్కువగా నున్న బొగ్గు కణికలు కంట్రాక్టరుకు చెందును. కంట్రాక్టు కాలపరిమితికి టెండరు పెట్టిన కొనుగోలు ఖరీదును ముందుగా చెల్లించి కంట్రాక్టరు సదరు బొగ్గు కణికలను తీసుకపోవచ్చును. బొగ్గు కణికలు యేరుటకును, లోకోయార్డులను శుభ్రపరచుటకు బొగ్గును యెత్తివేయుటకు, కంట్రాక్టరు తన స్వంత కూలీలనే పెట్టుకోవలెను.

పేర్లు	ఆఫీసర్ - ఇన్ - ఛార్జి
రాజమండ్రి, భీమవరం, గూడూరు	డిస్ట్రిక్టు ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు (పవర్) సదరన్ రైల్వే బెజవాడ
రాయపూరు	డిస్ట్రిక్టు ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు (పవర్) సదరన్ రైల్వే రాయపురం
మావర్ల, వంద్యాల, గుంతకల్లు, తాడిపత్రి లోకోషెడ్డు, మోటర్ గేజి ట్రాఫిక్ యార్డు	పాకాల, ధర్మవరం, హిందూపూర్, గుంతకల్లు — డిస్ట్రిక్టు ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు (పవర్) సదరన్ రైల్వే గుంతకల్లు

2, లోగడ అనుభవము అవుపరము

3, పెట్టు 1-కి రు 2/-ల వంతున (ఈ సొమ్ము వాపస చేయబడదు) 1951 సం॥ మే 12 వ తేది పగలు 12 గంటలవరకు ఆఫీసర్-ఇన్-చార్జివద్ద టెండరు, అగ్రిమెంటు ఫారములు దొరకును

4 ఆఫీసర్-ఇన్-చార్జి చే 1951-వ సం॥ మే 12 వ తేది పగలు 12 గంటలవరకు టెండరుదార్లనుండి టెండరు డిపాజిట్టు మొత్తము తీసుకొనబడును

5 టెండర్లు 1951-వ సం॥ మే 14 వ తేది పగలు 12 గం లకు మించకుండ దాఖలు చేయబడవలెను.

6 టెండర్లుదారులు, టెండరు పారములో విధించిన స్పెసిఫికేషన్ ప్రకారము, ఇన్-కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు బరిజనలులో దాఖలు చేయవలెను

మద్రాసు, 24—4—51 } ఎన్ ఆర్ శర్మ,
చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు

నేనే మంత్రినైతే

పురుషులకు పురుషత్వం, స్త్రీలకు స్త్రీత్వం, దేశప్రేమ, పితృప్రేమ, సోదర ప్రేమ, మత ప్రేమ, మాతృప్రేమ, దేవునిలాంటి వారి లోపాలనైనా సవరించే సత్తా గల ధీరులను, చేసి చెప్పే నీతిపరులను, తయారుచేయకపోతానా నేనే మంత్రి నైతే నని అనుకొనగల బుద్ధిబలము, అంగబలము, నిరతారోగ్యము గలిగేందుకు మూలికలతో ఆయుర్వేద పటుత్వ ప్రకటనకై పిల్లల వైద్యాన ప్రత్యేకత గల యిమ్మిడి సత్యనారాయణ రిజిస్టర్డ్ ఇండియన్ మెడికల్ ప్రాక్టీషనర్ గారు తయారించిన నన్ను పిల్లలు పుట్టినప్పటి నుండి నుపయోగించండి

1, 4½, 8 ఔన్సుల పేకింగులలో అన్నిచోట్లా అమ్మబడుచున్నాను ఇట్లు

జె. డబ్ల్యు డిపో గ్రైప్ టానిక్

ధరలు - వి. యస్. నారాయణ సన్సువారి నడగండి

హెడ్డాఫీసు — కాకినాడ

బ్రాంచీలు — విజయవాడ, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం

గనోక్వెల్
అన్నిసెగలకు గంబలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గిరిజా & కో, రాజమండ్రి

'హయ్యర్ జుడిషియల్ సర్వీసు'

మదరాసు ప్రభుత్వ కొత్త ఏర్పాటు

మదరాసు, ఏప్రిల్ 28 సబార్డినేటు సివిల్, క్రిమినల్ జుడిషియల్‌లోని గెజిటెడ్ ఉద్యోగములనుకూడా కలిపి "స్టేటుహయ్యర్ జుడిషియల్ సర్వీసు" అనే పేర్లుతో ఒక కొత్త సర్వీసును ఏర్పాటుచేయుచు మదరాసు ప్రభుత్వము వుత్తర్వులు జారీ చేసెను

ఇంతవరకు విస్తృత ఉద్యోగములుగ వుంటున్న జిల్లా జడ్జి ఉద్యోగమును రాష్ట్రీయ మొనర్చుటవలన జిల్లాజడ్జి ఉద్యోగములను ప్రత్యేకమైన సర్వీసుగచేసి రిక్రూట్ మెంటు ఉద్యోగ పరతులకు సంబంధించిన నిబంధనలు చేయవలసి వచ్చినది ఈ అవకాశము తీసుకొని ఇంతవరకు ప్రత్యేకముగ పాటించబడుచున్న మదరాసు నగరములోని కొన్ని పెద్ద ఉద్యోగములను ఈ సర్వీసులో చేర్చబడెను న్యాయ కార్యశాఖల విభజన సందర్భమున సివిల్, క్రిమినల్ జుడిషియరీలను కలిపి వేయుట గురించి ప్రభుత్వము వారు యోచన చేయుచున్నారు ఈ నిర్ణయానుగుణముగ సివిల్, క్రిమినల్ అధికారములను చలాయించే గెజిటెడ్ గ్రేడు ఉద్యోగులందరు ఒక తరగతిగ వుండవలసిన అవసరమున్నది కనుక సబ్ మాజిస్ట్రీటు, ప్రెసిడెన్సీ మాజిస్ట్రీటు ఉద్యోగులు సబ్ జడ్జి జిల్లా మునసబు ఉద్యోగాలతో కలిపి ఒకే న్యాయశాఖ ఉద్యోగుల తరగతిఏర్పాటు చేయబడెను విభజన స్కీము క్రింద సివిల్ జుడిషియల్ ఉద్యోగుల క్రిందికి కాక, ప్రత్యేక సర్వీసుగ వుంటున్న జిల్లా మాజిస్ట్రీటులు గురించి విభజన స్కీములో ప్రత్యేకమైన పరతులు గలవు

హయ్యర్ జుడిషియల్ సర్వీసు

కొత్తగ ఏర్పాటు అయిన హయ్యర్ జుడిషియల్ సర్వీసులో గ్రేడు 1 జిల్లా జడ్జీలు, గ్రేడు 2 జిల్లాజడ్జీలు, స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జి సిటీ సివిల్‌కోర్టు ప్రిన్సిపల్ జడ్జి చీఫ్ ప్రెసిడెన్సీ మాజిస్ట్రీటు వుందురు

ఇందులో గ్రేడు 1 జిల్లాజడ్జీ ఉద్యోగములకు 45 ఏళ్లు దాటకుండా న్యాయవాద వృత్తిలో 10 సం॥ముల అనుభవము గలవారిని నేరుగ నియమించెదరు మిగిలినవానిని క్రిమినల్ జుడిషియల్ సర్వీసులో జిల్లామాజిస్ట్రీటులుగ వున్నవారి నుండి బదిలీచేసి భర్తీచేసెదరు

స్టేటుజుడిషియల్ సర్వీసు

రు 300-50/2 500- ఇ బి 50/2 700 జీతముమీద జిల్లా మునసబులు సబ్ డివిజనల్ మాజిస్ట్రీటులు, ప్రెసిడెన్సీ మాజిస్ట్రీటులు, సబార్డినేట్ జడ్జీలను కలిపి స్టేట్ జుడిషియల్ సర్వీసుగ ఏర్పాటుచేయుదురు ఇందులో సబార్డినేటు జడ్జి ఉద్యోగములను జిల్లా మునసబులు సబ్ డివిజనల్ మాజిస్ట్రీట్లు, ప్రెసిడెన్సీ మాజిస్ట్రీటులు నుండి పదోన్నతితను బట్టి భర్తీచేయుదురు

జిల్లా మునసబులు సబ్ డివిజనల్ మాజిస్ట్రీటులు, ప్రెసిడెన్సీ మాజిస్ట్రీటులు ఉద్యోగములను నేరుగ న్యాయవాదులనే గాక కొన్ని సబార్డినేటు సర్వీసులనుండి బదిలీచేసి నియమించెదరు నిర్ణీత సబార్డినేటు ఉద్యోగులందరిని బదిలీచేసి నియమించు సందర్భమున ఒక గ్రూపుగ ఎంచెదరు స్టేటు జుడిషియల్ సర్వీసులోని 45% ఉద్యోగములను సబార్డినేటు సర్వీసులనుండి బదిలీచేసి నియమించవలసి యున్నది మిగిలినవానికి నేరుగ న్యాయవాదులనుండి నియమించెదరు

ప్రెసిడెన్సీ మాజిస్ట్రీటులను జుడిషియల్ సర్వీసులో కలిపివేయుటవలన మదరాసు సివిల్ సర్వీసు ఎగ్జిక్యూటివు బ్రాంచీలో అంతవరకు బలగము తగ్గుతుంది

ఎలక్ట్రికు కంపెనీలు వశపరచుకొనుట

చటం సక్రమమని హైకోర్టు తీర్పు

మదరాసు, ఏప్రిలు 27 ఎలక్ట్రికు కంపెనీలను ప్రభుత్వంవారు వశపరచుకొనుట కధికారమిచ్చు 1949 మదరాసు చట్టం సక్రమమేనని నేడు హైకోర్టు న్యా॥ పి సత్యనారాయణరావుగారు రాజమండ్రి సర్పవరపేట కంపెనీల తరఫున దాఖలు చేయబడిన కేసులో తీర్పు చెప్పారి ఎలక్ట్రిసిటీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండింటికి చెందిన కంకరెంటు లిస్టులో చేరిన విషయం కనుక, రాష్ట్ర ప్రభుత్వానికి ఈ విషయమున చట్టం చేయుటకు అధికారం గలదనియు, పదిరు చట్టం అధ్యక్షుని అనుమతి బడసినందున సందేహింప వీలులేదనియు, వాటాదారుల హక్కులు పోగొట్టుచున్నందున ఇండియాను కంపెనీసు ఆక్టుకి విరుద్ధమను వాదము సరికాదనియు, రాజ్యాంగము నందు వ్యక్తుల కొసంగబడిన ప్రాథమిక హక్కుల ఆర్టికలు 19 కంపెనీ వాటాదారులకు వర్తించదనియు తీర్పులో చెప్పారి

కాని, కంపెనీలను వశపరచుకొన్నప్పుడు వాటికి నష్ట పరిహారం మిచ్చుటకు నిలువ నిర్ణయింప కంపెనీ యొక్క ప్రతినిధి రాసపుడు ప్రభుత్వంవారే ఒకరిని నియమించుకొంటే సక్రమం కాదనియు, కంపెనీ డైరెక్టరు లెవరినైన ప్రతినిధిని నియమించునట్లు నిర్బంధించుటకు వేరొక మార్గం చూడవలె ననియు న్యాయమూర్తి సూచించి, అర్జీ నిరాకరించిరి

జపాను వర్తక రాయబారం

మదరాసు, ఏప్రిలు 27 జపాను నుండి వర్తక రాయబారులు కొందరు నగోయానుండి ఇండియాలో ముఖ్య పట్నము లన్నింటికి రానున్నారు ఇండియా జపానుల మధ్య వర్తకం పెంపొందించుటకు వీరు తమ మంత్రాలు జరిపెదరు ఢిల్లీ, బొంబాయి కలకత్తా చూచుకొని జూను 14 వ తే మదరాసుకు రానున్నారు

బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

మద్రాసు, ఏప్రిల్ 26 — బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచి ఒకటి ఈ నెల 21 వ తేదీన వరావల్‌లో తెరువబడినది

విజయనగరం పురపాలక సంఘ ఉపాధ్యక్షపదవి

లాటరీద్వారా రామసింగ్‌గారి ఎన్నిక

విజయనగరం, ఏప్రిల్ 25 నేడు జరిగిన యీ పురపాలక సంఘ ప్రత్యేక సమావేశంలో బి రామసింగ్ గారు తిరిగి పురపాలకసంఘ ఉపాధ్యక్షపదవికి ఎన్నుకోబడిరి ఈ సమావేశమునకు 32 మంది సభ్యులు హాజరైరి బోర్డు సీతారామస్వామిగారు అధ్యక్షత వహించిరి

ఉపాధ్యక్షపదవికి బి రామసింగ్ గారి పేరును కె సత్యనారాయణ పట్నాయక్ గారు, దుర్గా జగన్నాథంగారి పేరును టి వరహాలుగారు ప్రతిపాదించిరి పోటి చేసిన యీ ఉభయులకు, సమానంగా ఓట్లు వచ్చుటచేలాటరీద్వారా ఎన్నిక ఫలితం ప్రకటించవలసినదిగా అధ్యక్షులవారిని కోరడమైనది అందుపై, విధిలో వెడుతున్న ఆరేండ్ల బాలునిపిలచి, వానిద్వారా లాటరీ చీటి తీయించగా, బి రామసింగ్ గారు ఎన్నిక అయినారు

పురపాలక సంఘ కాంగ్రెసు పార్టీలో 22 మంది సభ్యులు ఉన్నారు పార్టీనిర్ణయించిన బి రామసింగ్ గారికి వ్యతిరేకంగా కొందరు కాంగ్రెసు సభ్యులు ఓటుచేసి క్రమశిక్షణను ఉల్లంఘించినట్లు తెలియుచున్నది జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు పసుమర్తి వీరభద్రస్వామిగారు కూడా సమావేశమునకు హాజరైరి

'గుంటూరు పురపాలకసంఘ సమావేశం

గుంటూరు, ఏప్రిలు 24: ఈ పురపాలక సంఘ సాధారణ సమావేశము నిన్న సాయంత్రము శ్రీ ఉప్పుటూరు వెంకటపున్నయ్య గారి అధ్యక్షతన జరిగినది

గుంటూరు వర్తకుల తరఫున గుంటూరు బిదవజార్జి పురమందిర యాజమాన్య సంఘమునకు ఒక సభ్యుని పురపాలక సంఘమువారు నామినేటు చేయవలయునను అంశము పై చర్చ జరిగినది ఈ సభ్యత్వమునకు శ్రీ గుళ్లపల్లి పున్నయ్యశాస్త్రిగారి పేరును, జనాబ్ అబ్దుల్ సలాం (యం యల్ ఏ) వైస్ చైర్మెనుగారు ప్రతిపాదించిరి తిరువాతి పురపాలకసంఘ సభ్యులు శ్రీ తూనుగుంట్ల వెంకట్రాయుగారి పేరును శ్రీమతి పోలిశెట్టి అన్నాయమ్మగారు ప్రతిపాదించిరి

ఈ రెండుపేర్ల ప్రతిపాదన జరిగి వోటింగు జరుగనున్న సమయంలో యీ విషయమును వాయిదా వేయవలసినదిగా సభ్యులలో కొంతమంది కోరిరి ఏ నిర్ణయము జరుగకయే ఈ విషయం వాయిదా వేయబడెను

అనంతరం జరిగిన అవసర సమావేశంలో గుంటూరులో అచ్చటిప్రక్కలనున్న పల్లిపాడు, పేరేచర్ల, లాం, బుడంపాడు, మొదలగు గ్రామములను సిటీ బస్సు సర్వీసువలన కలుపవలసినదిగా రీజియల్ ట్రాన్సుపోర్టు ఆఫీసరుగారిని కోరుచూ, తీర్మానించడమైనది

హిందూ ధర్మాదాయాల చట్టం

మదరాసు, ఏప్రిల్ 27: హిందూ ధర్మాదాయముల చట్టము (అడ్వయిజరీ కౌన్సిలు నందు చేయబడినది) యీనెల 29 వ తేదీతో కౌలధర్మముపొందును మదరాసు శాసనసభ వారు గావించిన చట్టము రిపబ్లికు అధ్యక్షుని అనుమతి యింకా పొందలేదు ధర్మాదాయముల చట్టము యావద్భారతానికి సంబంధించినట్లు చేయుటకు కేంద్రప్రభుత్వంవారు తలపెట్టుట యీ ఆలస్యానికి కారణమయి యుండును

అందుచే 29 వ లోపున అధ్యక్షానుమతి రాకున్నచో, యిప్పుడమలునందున్న చట్టములో (1) తిరుపతి కాలేజీ స్థాపనము (2) అసిస్టెంటు కమిషనరుల నియామకం, (3) మదరాసు నగరంలో దేవాలయములకుకూడ యీ చట్టం వర్తింపజేయుట—యీ మూడు నియమాలు అమలునందున్నట్లు రాష్ట్రప్రభుత్వంవారు ఆర్డినెన్సు జారీచేయుదురని తెలియుచున్నది

ముస్లిములీగు

ఇండియను ముస్లిములీగు కార్యవర్గ సభ మే 6 వ తేదిన మదరాసులో జరుగును రాజ్యాంగవిధాన సవరణగూర్చి చర్చింతురు

కన్యకాపరమేశ్వరి దేవాలయము నందు 29 తే సా 5-7 గం బ్రహ్మశ్రీ రాణి శేషాద్రిశాస్త్రిగారు కన్యకాపురాణం హరికథ చెప్పెదరు

వైద్యశాఖ డైరెక్టర్ గా డా॥ కె వాసుదేవరావుగారు 27 వ తేది ఛార్జి తీసుకొనిరి

తాలూకా ఆస్పత్రుల అభివృద్ధి

మదరాసు, ఏప్రిల్ 26 రాష్ట్రములోని తాలూకా కేంద్ర ఆస్పత్రుల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమములోని మూడవ వరసను ప్రభుత్వమువారు మంజూరు చేసిరి ఇందునిమిత్తము ఈపాలుబడ్జెట్టులో రు 5 లక్షలు కేటాయించిరి

1949/50 నుండి ప్రభుత్వమువారు వర్షావర్షము కొన్నితాలూకా కేంద్ర ఆస్పత్రులను తీసుకొని మరమ్మతులు చేయుచుండిరి ఈ సంవత్సరము అభివృద్ధి చేసే నిమిత్తము 29 ఆస్పత్రులను తీసుకొనిరి

వేరుశనగపంట మొదటి అంచనా

మదరాసు, ఏప్రిల్ 26 ఈసంవత్సరము జనవరి నుండి మార్చివరకు మూడు నెలల్లో 42800 యకరములలో వేరుశనగ వేసవి పంట వేసినట్లు ఆర్థిక సలహాదారుని నివేదిక తెలుపుచున్నది ఇది విస్తీర్ణములో నిరుటికన్న 6 6% తక్కువ నాట్లరోజుల్లో వానలు లేకపోవుటవలన విస్తీర్ణము తగ్గిన 1950 లో 45800 యకరములలో వేరుశనగ వేసిరి

కొత్తఎన్నికల కమిషనరు

నెల్లూరు, ఏప్రిల్ 27: శ్రీ యస్ వైకృష్ణస్వామి ఐ సి యస్ గారు ఎన్నికల కమిషనరుగా సెలవుమీద వెళ్లుచున్న శ్రీ యస్ వెంకటేశ్వరన్ గారికి బదులుగా తాత్కాలికముగా నియమింపబడిరి

బిడ్డల అజీర్ణవాయువులను పోగొట్టుటకు

యూతింగ్ సిరప్

తేనీటి కొట్టు మిఠాయి
పాలు, పండ్లు, ఉప్పు, పాకం

ప్రకటన. "బ్రామ్మా టాబ్లెట్సు" వాడండి
ఒకతులము పరస్పతీలకు స్వరసమ్మతి దక్షయందు అణుకృతమైనది. ముత్యాభ్రకభస్మములచేర్చబడినవి. బ్రైట్‌టానిక్ సత్తిమూగ ముద్దమాట మూర్ఖ ఉన్మాదం, అపస్మారం హస్తంయాపెత్తి తగి పెద్దవు నేరములకు బలము విర్చును విద్యార్థి వర్తక ఉద్యోగులకు అత్యంతోపయోగమైనది
కంటెక్టరు ఆఫ్ లివితోమెడికల్ స్టోర్సు, రాజమండ్రి

ధాతువర్ధని
(శుక్లనష్టమునకు ప్రశస్తమైనది)
శుక్లము మాత్రముతో గాని, విడిగా గాని నష్టమగుటను నివారించును ధాతునష్టము వలన కలుగు కాళ్లు నొప్పులు, బలహీనత, నుంజెడవడ, అన్ని మేహములు, నిస్త్రాణ, అతిమూత్రము మొదలగువాటిని ఖండించి ఇంద్రియమును వృద్ధిపరచి మిక్కిలి సంభోగ శక్తిని కలిగించు వరప్రసాదము
40 మాత్రలు సీసా రు 4-12-0
పెద్దబగుంటసుబ్రహ్మణ్యం
బకింగ్‌హమ్‌పేట విజయవాడ 2.
లక్ష్మీ టాకీసు వద్ద

FOR REFRIGERATION and AIR CONDITIONING
వర్తకులకు పరిశ్రమలకు
మిక్కిలి చౌకధరలో విక్రయించెదము

* REFRIGERANTS, FREON, SO2, METHYL
* COMPRESSORS, ELECTRIC MOTORS
* COPPER TUBING CORKBOARD
* FITTINGS, VALVES, DEHYDRATORS
* TOOLS AND ACCESSORIES

ప్రపంచప్రఖ్యాతిగాంచిన
నిర్మాతల తయారు

Stockists
AHMED A. FAZELBHOY LTD.,
159/160, MOORE STREET, MADRAS.1
PHONE 55216 GRAM STARLIT
GEDERALS 648

This Coupon is printed and published in the Sporting Star and issued from Bangalore

R.M.D.C. CROSSWORDS

India's Best CLUES Competition!		ANSWERS 1	ANSWERS 2
1	Fact that one ___ for something means that one considered it important	FOUGHT	SOUGHT
2	They are sometimes difficult to shut up	BORES	BOXES
3	It's pleasing for traveller to come across water when he's hot and wants a this	SWIG	SWIM
4	It's useless to argue with a person when he is this	TIGHT	RIGHT
5	An idle one means less work is being done	CHAT	CHAP
6	Cricket team's aim is to get as many as possible	RUNS	WINS
7	Wild this is evidence of a poor fight	BOOING	BOXING
8	Having got nail man wanting to put up picture needs hammer before he can ___ it	BANG	HANG
9	Cook would get a ___ from the boiling fat spilling from dish she is handling	BURN	TURN
10	Sometimes one's answer can be given by means of one	WIRE	WORD
11	People are usually attacked by great this	DANCER	DANGER
12	Having spoilt the dish he is preparing cook may well decide to ___ it up	HASH	HUSH
13	Trouble with ___ delays workman from getting on with building job	PLANS	PLANE

FORECAST ALL 13 CLUES · EIGHT ANNAS A TRY

1	
2	
3	
4	
5	
6	
7	
8	
9	
10	
11	
12	
13	

EIGHT ANNAS PER COLUMN (FOR EVERY 11 COLUMNS FULLY PAID, ONE ADDITIONAL FREE COLUMN.)

FOR OFFICE USE ONLY

* WRITE LEGIBLY IN BLOCK LETTERS ONLY — No. 74

Name ____
Address ____
Town ____
PO or M.O.No. ____ Depot Receipt No. ____ Amount enclosed Rs. ___ As. ___
Our Registered No. as given on the envelope ____ If new client mark X in circle ○

IN ENTERING THIS COMPETITION I AGREE TO ABIDE BY THE COMPETITION RULES AND CONDITIONS PUBLISHED IN THE SPORTING STAR FROM TIME TO TIME AND TO ACCEPT THE DECISION OF THE PROMOTERS AS FINAL AND LEGALLY BINDING

Enclosed PO. No. ____ (or) M.O. Receipt No. ____ Name ____ Address ____ ALSO FILL IN IN BLOCK LETTERS ____ No. 74

AMOUNT INVESTED Rs. | As.

Address Entries to R.M.D.C. CROSSWORDS 2, RESIDENCY ROAD, BANGALORE.

THIS COUPON CAN BE CUT OUT AND USED

LOCAL COLLECTION DEPOT:
Messrs Current Circulating Library,
3/187 Mount Road MADRAS

మీ ఎంట్రీలను పూర్తిచేయు వలసిన విధం

అర్హుడిక్లేషన్ కమిటీ అభిప్రాయం ప్రకారం ప్రశ్నలకు సరియైన సమాధానములు గల ఆఫీషియల్ ఆర్ — కరకు సొల్యూషనులో పరమసంగా వున్న సొల్యూషను పంపిన పోటీదారుకు ఈ పోటీలో మొదటి బహుమతి యివ్వబడును ప్రమోటర్లకు ఉచితమని తోచిన పోటీదార్లకు ఆయా సమాధానములో రన్నర్సు — అప్ బహుమతులు పంచిపెటబడును ఒక పోటీదారు మొదటి బహుమతి ఒకటి మాత్రమే పొందును రన్నర్సు అప్ బహుమతులలో వారి అర్హతకి పాల్లి యివ్వబడును

ప్రతి ప్రశ్నకు రెండు జవాబుల వంతున పదమూడు ప్రశ్నలున్నవి ఇచ్చిన రెండు జవాబుల్లో ప్రశ్నకు తగిన సమాధానం మీరు ఆలోచించుకొని ఆఫీషియల్ సొల్యూషనలో వున్న సమాధానం ప్రకారం వ్రాయవలెను

కూపన్ యొక్క ప్రశ్నల భాగమునకు దిగువ చిన్న గడులు గల పారిమున్నది మీ సమాధానములను వాటిలో 1 2 అంకెల ద్వారా పూర్తిచేయవలెను చిన్న గడుల ఫారములో వెనుక అంకెలున్నవి అవి పై ప్రశ్నల సంఖ్యకు అనుగుణముగా నుండును పదమూడు చిన్న గడుల ప్రతి నిలువు కాలం ఒక ఎంట్రీయగును మీ సమాధానములు 1 2 అంకెల ద్వారా ప్రతి చిన్నగడిలోను పూర్తిచేయుచు రావలెను ఈ విధంగా 13 నిలువు గడులలోను మీ సమాధానములను పూర్తిచేయవలెను మీ సమాధానములు ఆఫీషియల్ సొల్యూషనులో సరిపోతే మీకు మొదటి బహుమతి యివ్వబడును అట్లే నిలువుకాలమున ఎంట్రీలు మీరు ఎన్నియైనా పంపవచ్చును అయితే ప్రతి నిలువుకాలం పూర్తిగా పంపవలెను ఒక్కొక నిలువు కాలంకు ప్రవేశ రుసుము కూపను మీద ముద్రింపబడినది

మీ ఎంట్రీని దిగువ అడ్రసుకు పంపండి ఆర్ ఎం డి సి క్రాస్ వర్డు 2 రెసిడెన్సీ రోడు బెంగుళూరు లేదా మీ ప్రదేశమున గల మా కలెక్షన్ డిపోలో వాటిని యివ్వవచ్చును పూర్తి వివరములకు (రూల్సు పరతులు సొల్యూషను ప్రకటన బహుమతుల జాబితా వగైరా) స్పోర్టింగ్ స్టార్" చూడండి ఆఫీషియల్ సొల్యూషను మెయిల్ పత్రికలో, సోమవారం (ఎటి ఎడిషన్) మంగళవారం (ఇతర పూర్ల ఎడిషన్) ప్రకటింపబడును

ఈ పోటీకి ముగింపు తేది బహుమతులు తగిన ముద్రింపబడినది

క్రీడా రంగం

నేషనల్ హాకీ ఛాంపియన్‌షిప్

మద్రాసు, ఏప్రిల్ 28 మద్రాసు క్రికెటు క్లబ్బు ఆటస్థలంలో మే 7 నుండి ప్రారంభం కానున్న నేషనల్ హాకీ ఛాంపియన్‌షిప్ టూర్నమెంటులో పాల్గొనే మద్రాసు జట్టునకు మద్రాసు యూనైటెడ్ క్లబ్బునకు చెందిన ఎఫ్ రిక్టార్ నాయకుడుగా ఎన్నుకొనబడెను యీ కింది 17 గురు తత్కాలికంగా నిర్ణయించబడిరి వీరినుండి అసలు జట్టు నిర్ణయం జరుగుతుంది 17 గురి పేర్లు ఫ్రాన్సిస్, జాటర్‌లూ, ఎస్ రిక్టార్, పాలిస్, మూర్తి, కోట్టర్, న్యూమాన్, వేలంగని, పన్నీర్ సెల్వం, వడివేలు, రంగదాస్, క్లేర్, సుబ్బనాథన్, కార్, గోవిందస్వామి, శివప్రకాశం, కూర్మశాలీ

స్విజర్లాండులో ఇండియా టేబుల్ టెన్నిస్ జట్టు గెలుపు

జనీవా, ఏప్రిల్ 27 గతరాత్రి ఇక్కడ జరిగిన ఇంటర్ నేషనల్ టేబుల్ టెన్నిస్ పోటీలో ఇండియా జట్టు, స్విజర్లాండు జట్టును 5-3 ఆటలతో ఓడించెను నిన్న జరిగిన ఆటలు పురుషులకు మాత్రమే పరిమితంగా జరిగెను రేపు స్త్రీల పోటీలు, మిక్స్డ్ డబుల్సు పోటీలు జరుగగలవు ఫలితములు తిరువెంగడం, మైఖేల్ రాక్సు, గైబో తైలెన్నాయిర్ లను ఓడించి, హ్యూగో ఉగ్లెట్ చేతిలో ఓడిపోయెను కె జయంత్ తైలెన్నాయర్ ని ఓడించి ఉగ్లెట్ చేతిలో ఓడిపోయెను భం దారీ తైలెన్నాయర్, శోక్స్‌లను ఓడించి ఉగ్లెట్ చేతిలో ఓడిపోయెను.

మైసూరు స్టేట్ టెన్నిస్

బెంగుళూర్, ఏప్రిలు 27 మైసూర్ స్టేట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్పునందు నిన్న సాయంకాలం జరిగిన ఆటల ఫలితములిట్లున్నవి

పురుషుల సింగిల్సు: బి ఆర్ కపానిపతి, బి. ఎల్ రామారావును, పి ఎస్ శేషాద్రి, బి ఆర్ బసవరాజ్ ను ఓడించిరి

పురుషులు డబుల్సు: పి ఎస్ శేషాద్రి, ఎస్ విష్ణుమోహన్‌లు, ఓవెక్, ఉదయకుమార్‌లను ఓడించిరి బి. ఎల్. రామారావు, ఎం. జి సి నాయుడులు, సంపత్ లోకనాథన్, బి ఆర్ బసవరాజ్‌లను ఓడించిరి

మిక్స్డ్ డబుల్సు సంపత్ లోకనాథన్, లలితాలోకనాథన్‌లు, పి ఎస్ శేషాద్రి మిస్ ఇజాట్‌లను ఓడించిరి కపానిపతి, మిసెస్ హోవ్‌లేలు, బి. ఆర్. బసవరాజ్ సౌతనూర్ నవాబ్ జాదీలను ఓడించిరి విష్ణుమోహన్, మిసెస్ కౌంట్‌బెల్‌లు, ఎస్ మాగనరావు, మిసెస్ యాంకోవిచ్‌లను ఓడించిరి

స్త్రీలు సింగిల్సు ఫైనలులో మిసెస్ హోవ్‌లే, సౌతనూర్ నవాబ్ జాదీని ఓడించెను

రేడియో

ఏప్రిల్ 30 సోమవారం

విజయవాడ

మ 7 తెలుగున వా॥ 7 15 మద్రాసు (బి) వరె 7 30 మద్రాసు వరె 8 ఆంగ్లమున వా॥

మ 1 మద్రాసు వరె 1-30 ఆంగ్లమున వా॥ 1 40 హిందీలో వా॥ 1 50 తెలుగున వా॥ 4 చిత్రవాణి (ఎ) అపూర్వ సహోదరులు అప్నాదేశ్ పల్నాటియుద్ధం బాంనాగమ్మ గ్రోహి ఆక్షిరాత్ అనోఖి అదా కర్త్వ హరి పేటీ

సా 5-30 శుదర నాగరాజు 6 ఆంగ్లమున వా॥ 6 10 సాంఘిక ప్రకటనలు వాతావరణము 6 20 గీతావళి భావగీతాలు పుష్పమరాజు పీత అవసరాల సత్యవతి 6-30 గ్రామీణుల కార్యక్రమం సుందరభారతము అరావళి ప్రాంతము ప్రసంగం సవ్యకావ్య పఠనము రచన వేదుల విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం ఇదోయి రామన్న కథానిక 7-30 సంగీత శకల 7-45 కాంచక్రమ అంతర్జాతీయ వార్తావళి ఎఫ్ వి సుబ్బయ్య 8 వన్న సోమేశ్వరరావు వీణ 8 20 శుదర నాగరాజు 8-40 వన్న సోమేశ్వరరావు వీణ 9 ఆంగ్లమున వా॥ 9 15 ఆంగ్ల ప్రసంగం 9 30 ముగింపు

మద్రాసు (ఎ)

మ 7 స్వాగతము 7-30 లలిత లక్ష్మీరతన 8 ఆంగ్లమున వా॥

మ 12 30 పేంటి ఎర్ రంగదాస్ వీణపై 1 మహిళా మండలి తమిళమున 1-30 ఆంగ్లమున వా॥ 1 40 హిందీలో వా॥ 1-50 పిలిం సంగీతం (ర) 2 10 హిందీపాఠము తమిళమున 2-30 గానమంజరి (ర) 4 (బి) వరె 4 30 పాశ్చాత్య సంగీతం (ర)

సా 5 30 బాలా పద్మనాభన్ 6 ఆంగ్లమున వా॥ 6 10 సాంఘిక ప్రకటనలు వాతావరణము 6 20 పి పి పి 7 వేణువు విలయ విద్వాంసుడు 7 30 (బి) వరె 7 45 భీమసేన (ర) 8 (బి) వరె 8-30 సేర్‌కాళి పి నదాశివంపిళ్లై 9 ఆంగ్లమున వా॥ 9 15 హిందీపాఠము తమిళమున 9 30 (బి) వరె 10-30 ముగింపు

మద్రాసు (బి)

మ 7 తెలుగున వా॥ 7 15 తుర్రైయూర్ రాజగోపాలశర్మ (ర) 7-30 (ఎ) వరె

మ 12 కార్మికుల కార్యక్రమం 12 30 (ఎ) వరె 1 గీతమాలిక (ర) 1 30 (ఎ) వరె 1 40 పిలిం సంగీతం (ర) 2 కారినెట్ విలయ విద్వాంసుడు 2 10 హిందీ పాఠము 2-30 (ఎ) వరె 4 జి సుబ్బలక్ష్మి

సా 5-30 (ఎ) వరె 6 20 సాయం సంగీతం (ర) 6-30 గ్రామస్థుల కార్యక్రమం సుందర భారతము అరావళి ప్రాంతము ప్రసంగం సవ్యకావ్య పఠనము రచన వేదుల విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7 15 గ్రామస్థుల కార్యక్రమం 7 30 ఆంధ్ర సమ్మేళనము 7 45 మలయాళమున ప్రసంగం 8 లలిత కల్పకం 8 30 (ఎ) వరె 9 15 కూచీ నాటక 9 30 ఎం చంద్రశేఖరన్ వయోలిన్ 10 సినిమా పాటలు (ర) 10-30 ముగింపు

హైదరాబాద్

మ 7 తెలుగున వా॥ 7 15 హిందీలో నేటి కార్యక్రమ సమీక్ష 7 30 ఎం వి సంపత్ కుమార్ 7 50 గీతాంజలి (ర) 8 ఆంగ్లమున వా॥ 8-15 బి-ఎస్ లక్ష్మీనారాయణ్ 8 30 శాస్త్రీయ సంగీతం నికల్‌రావు పోర్‌దార్ 8-45 రాధా గీత్ కుమార్ జహాన్

మ 12 30 శాస్త్రీయ సంగీతం (ర) 1 మహిళాసమాజం హైదరాబాదు మహిళ స్కౌట్ పిలిశెరలపై (ర) ఈ మనుగర (ర) ద్రవమ పరిచయం హాస్యరచన 1-30 ఆంగ్లమున వా॥ 1 40 తారావళి (ర) 1 50 తెలుగున వా॥

సా 5-30 కన్నడమున కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6 10 సాంఘిక ప్రకటనలు 6 20 రాధా పుష్ కుమార్ జహాన్ 6 30 ఈ వారం రేడియో శ్రోతల 6 తర్వాలకి జవాబులు 6 45 గ్రామీణ గీతావళి ఎం శ్రీ రామమూర్తి ఏటి శెట్టిపాడే (ర) 7 తెలుగున వా॥ 7-15 గ్రామీణ తరంగాలు బి రామరాజు చెరువుగట్టు స్కెచ్ రచన వి కోటయ్య 8 విశేషాలు వాతావరణము 8 15 ఉగారో ప్రసంగం 8-30 నగ్న సత్యం నాటక రచన కొడవటిగంటి కుటుంబరావు 8-45 సంస్కృతమున కార్యక్రమం 9 ఆంగ్లమున వా॥ 9 15 హిందీలో వా॥ 9 30 ఆప్‌కీ పసంద్ (ర) 10 15 ముగింపు

Edited Printed & Published by
S Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty St, Madras

సభలు - సమావేశములు

ఈనెల 30 వ తేదీన మద్రాసులో జరుగు ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెసు కార్యకర్తల సభకు తగిన వ్యవధి లేనందున, వాయిదా వేయబడినదని, ఉపాధ్యక్షులు బొందలపాటి శివరామకృష్ణగారు తెలుపుచున్నారు.

ఖూనీ కేసు

నర్సారావుపేట, ఏప్రిల్ 26 ఇచ్చట కసాయి వ్యాపారము చేయుచున్న యర్రకాశం ఆనాథనిని రహస్యములక్రితం హత్య చేసినట్లు, బంకాయలపాటి బంక లేశ్వర్లుపై పోలీసులు పెట్టిన కేసును, స్టేషనరీ సబ్ మేజస్ట్రీటుగారు విచారించి, ఏ డి సి కమిటీ చేయుచూ గుంటూరు పంపిరి

పినతల్లిపై హత్యా ప్రయత్నం కేసు కొట్టివేత

నరసరావుపేట, ఏప్రిల్ 26 పల్నాడు తాలూకా వేమవరం గ్రామ కాపురస్తురాలు నరసింహమ్మ అనవతడు, తన పినతల్లియైన కీతమ్మను 30 9-49 న కంఠపట్టు ప్రయత్నించెనని - పోలీసువారు పెట్టిన కేసును, స్థానిక అసిస్టెంటు సెషన్సు జడీగారు, విచారించి అసెసర్ల అభిప్రాయముతో ఏకీభవించుచూ, యీ 24 న కేసును కొట్టివేసిరి ముద్దాయి తరఫున గురజాల న్యాయవాది యం కోటయ్య పౌదరిగారు వాదించిరి (స్వ వి)

213 ఇక్కట్ క్రింద, యీ 24 న, సెషన్సు కమిటీ చేయుచూ గుంటూరు పంపిరి

రణదివే ప్రభృతుల గుణగణాల విచారణ

లక్నో, ఏప్రిల్ 27 కమ్యూనిస్టు పార్టీ మాజీ కార్యదర్శి రణదివే వ్యవహారమును విచారించుటకుగాను ఆ పార్టీ కేంద్ర కార్యవర్గము ఒక విచారణ సంఘమును నియమించినట్లు తెలియుచున్నది

ఈయన తోపాటుమరి నల్గురు పోలిటోబ్యూరో సభ్యులను సూర్జీ గూడ్‌వీరు విచారింతురు

ఈ సంఘము విచారణకు గురియగుచున్న నల్గురు ఇతర సభ్యులు (1) అధికారి (2) సోమనాథ్ లాహిరి (3) కృష్ణన్ (4) భవానీసింగ్

యు పి కమ్యూనిస్టు పార్టీ

లక్నో, ఏప్రిల్ 17: కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం గత మూడు వారాలలో జారీచేసిన బర్తరఫు ఉత్తరవులను ఉపసంహరించుకొన్న కారణముచేత దాదాపు వెయ్యిమంది కార్యకర్తలు తిరిగి భారత కమ్యూనిస్టుపార్టీలో సభ్యులుగా చేరిరి

కాశ్మీరుపై జిల్లాలో 40 మంది కమ్యూనిస్టుల అరెస్టు

గౌహతి, ఏప్రిల్ 26 కామరూప్ జిల్లా ఉత్తర ప్రాంతములలో అస్సాం పోలీసులు దాదాపు 40 మంది కమ్యూనిస్టులను అరెస్టు చేసిరి

అంతర్జాతీయ బ్యాంకు గవర్నరుగా చింతామణిదేశముఖ్

ఢిల్లీ, ఏప్రిలు 27 అంతర్జాతీయ ప్రపంచ బ్యాంకునకు గవర్నరు॥ కౌలను ఇండియా తరఫున గవర్నరుగా వ్యవహరించుటకై ఇండియా ప్రభుత్వము వారు ఇండియా ప్రభుత్వ ఖజానామంత్రి యగు చింతామణీ దేశముఖ్ గారిని తిరిగి నామినేషను చేసినదేశముఖుగారు యీ అంతర్జాతీయ బ్యాంకు ప్రతిష్ఠింపబడినప్పుడు 1948 సం॥ లో గవర్నరుగా నియమింపబడిరి వారి అధికారకాలము యీ నెలతో ముగిసినది

మద్రాసు ధరలు

మద్రాసు ఏప్రిల్ 28

బంగారు వెండి నేతి నూనెల్ మొదలగునవి నిన్నటి

1 కి ఎక్కడకొమ్ము పేట్రోలియాన్ తోలో నూనె	రు	80 8 0
పెట్రోలు బంగారు తులం		116 14 0
మూడు బంగారు 115 0 0	పేరువెండి తులం	100 8 (పెద)
204 0 0	వెండి తులం	1 8 2 1 0

వేరుశనగ కాయ (531 పౌ 1 కి ఎక్కడకొస్తా గిడంగుల పెపిన్ - పేట్రోలియాన్ తోనూనె)

కోరమాండల్	రు	223 225
కరి	రు	230 231
పినట్స్	రు	218, 219

వేరుశనగనూనె పేట్రోలియం లో 3½

యుపి ఎ (500 పౌ)రు	రు	465-0-0
మే		464 0 0

కొబ్బరి నూనె (37½ పౌనుల గల డబ్బా) ఒకటికి

క్వింటాలు	రు	40 0 0

ఆముదం

500 పౌనుల గల డబ్బా ఒకటికి

తిరువన్నూర్	రు	540 0 0

పండదార

బంపోరెడ్	రు	99 5-0

PLATO

"ప్లాటో" శ్రేష్ఠము గా తయారు చేయబడిన కలము ఇది అన్ని వాతావరణములందు వ్రాయగలదు వృథ పైనది తేలికైనది

"ప్లాటో" కలాలు కారవు విరిగిపోవు మెత్తగా వ్రాయును ఇరిడియం, మెటల్, ప్లాస్టిక్ పార్టులతో అందమైన వరంగులలో దొరుకును

ప్లాటో - ప్లెయిన్
ప్లాటో-టార్పిడో
ప్లాటో-మెటల్ కవర్
ప్లాటో-బార్ క్లిప్

తయారుచేయువారు:
మహాటిన్ పెన్ అండ్ ప్లాస్టిక్ ఇండస్ట్రీస్

వివరములకు:
BEST FOUNTAIN PEN DEPOT
Anand Bhuvan,
Princess Street,
BOMBAY 2.



చరిత్రాత్మక చిత్రరాజము



డిస్ట్రిబ్యూటర్లు:

(1) గోకులకృష్ణా ఫిలిం డిస్ట్రిబ్యూటర్లు, విజయవాడ [ఆంధ్ర].
(2) జీవన్ ఫిలిమ్స్, గుంతకల్లు [సీడెడ్, చిత్తూరు];
(3) జగత్ పిక్చర్స్, సికింద్రాబాద్ [నైజామ్].
(4) అమృత్ పిక్చర్సు, బెంగుళూరు [మైసూరు].
(5) శ్రీనివాస పిక్చర్సు, గడక్ [బొంబాయి]

మిగత వివరములకు విజయలక్ష్మి ప్రొడక్షన్సు, మద్రాసు - 17.

ఎకోచాలామంచిరేడియో
నేషనల్ ఎకో డ్రై బ్యాటరీ రేడియో
రేడియోసిస్ ఎక్విపమెంట్సు, ఎవరిడి డ్రై బ్యాటరీ స్టాకిస్టు

పెట్టరు ఇంజను స్పేరు పార్టులకు
— మాకు వ్రాయండి —
పోపూరి సన్స్,
పోస్టుబాక్సు 83, విజయవాడ

పాలసుగంధితైలం
నపాపేహములు మేహపొడలు, మర్మములు కురుపులు చర్మవ్యాధులు తుష్ఠు, మలబద్ధకిల్లనొప్పులు మొదలగు వ్యాధులను అంతరాలనటలో అద్భుతమైనది 2 డబ్బీలు దాలును 20 తులముల డబ్బీ రు 2 0-0 పోస్టేజి ప్రత్యేకము
పి సి ఏ అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం పెరిదేవి (నెల్లూరు జిల్లా)

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను విరసాయమైన ఋతు స్రవ కలిగి (గర్భ సంబంధ రిజినరు) నివింపనవో ఒక్కరోజులో తిరిగి యథాప్రకారము మొదలుపెట్టును రు 7 0 0 వంధ్యా విరోధమునకు పర్వతి శాస్త్రీయకము రూ 4 పలకాలము రూ 7 8 0 పి పి అదనం 14

(ఒరుబీజము) పిల్లలు కాయవారు మరి కాలు ఒరబీజము మొదలగు రోగము పి హెచ్ ఆయిల్‌తో పెంచనే పి వారి కంపెనీ పడును మొదలాయిలో నొప్పి వాపు శీఘ్రమే పోవును రు 4 లోపికి మందు రూ 3
KAVIRAJ R N CHAKRAVARTY (A 1)
Bhawanipore — CALCUTTA 2.
స్టాకిస్టులు:— మెస్సర్సు అప్పా అండ్ కంపెనీ, 266 నేతాజీ సుభాష్‌చంద్రబోస్ రోడ్డు, మద్రాసు

కుష్ఠు ★ బొల్లి
మా నూతన కేటలాగు ఉచితము
రెడ్డి అండ్ కో., (రిజిస్టర్డ్)
కోపాలపురం, (కర్నూలు) కర్నూలు
తూర్పుగోదావరిజిల్లా.